# సినీ ఎన్‌కౌంటర్

వెల-15/-

మార్చి - 2011



## పవన్, మహేష్‌లను ఎదుర్కొంటున్న ఎన్టీఆర్

(సమ్మర్‌లో గెలిచేదెవరో? )



అనుష్కతో ఎంజాయ్ చేస్తున్న హీరో...

చరిత్ర హీనుడిగా మిగిలిపోయిన మెగాస్టార్





# సినీ ఎన్‌కౌంటర్

## హీరోయిన్స్ స్పెషల్

# నడుమందాలు చూడతరమా....

నాభీ భాగాన్ని ముందుకూ వెనుకకూ ఊపుతూ... అటూ ఇటూ తిప్పుతూ నాట్యం చేయడం ఓల్డ్ ఫ్యాషన్ అయిపోయింది. ఇప్పుడు టాప్‌లెస్‌గా నటించడం లేటెస్ట్ ట్రెండ్ అని చాటిచెబుతున్నారు బాలీవుడ్ తారలు. వీలు చిక్కినపుడల్లా బికినీలు వేస్తూ వీపు భాగాన్ని పూర్తి నగ్నంగా చూపిస్తూ టీనేజ్ కుర్రాళ్లను ఆకట్టుకునేందుకు మహా యత్నిస్తున్నారు. బాలీవుడ్ బేర్ బ్యాక్ బ్యూటీలుగా పేరు తెచ్చుకునేందుకు ఉవ్విళ్లూరుతున్నవారు చాలామంది ఉన్నారు. సినిమాల్లో ఎక్స్‌పోజింగ్ చేయడంలో బేర్ బ్యాక్ బ్యూటీలుగా చాలామంది ఉన్నప్పటికీ సరస హృదయులైన మా పాఠకుల కోసం కొన్ని అందాలను అందిస్తున్నాం.... ఆస్వాదించండి.



అనుష్క

ఇలియానా

కరీనా కపూర్

దీక్షా సేథ్

ఆర్తీ చాబ్రియా



శ్రియ

అమృత అరోరా

ముగ్ధ గోడ్సే

సమంత

# సినీ ఎన్‌కౌంటర్

సంపుటి : 1, సంచిక : 4 వెరైటీ సినీ విశేష మాసపత్రిక మార్చి 2011, రూ. 15/-

ఎడిటర్ & పబ్లిషర్ : జి. అన్వేష్

కార్యాలయము:
న్యూ శాంతిశ్రీ పబ్లికేషన్స్, 31-12-18/2, అన్నేరామకోటేశ్వరరావు వీధి, మాచవరం, విజయవాడ-520 004

పబ్లికేషన్స్‌కు సంబంధించిన ఎటువంటి లావాదేవీలైనా స్థానిక కోర్టులోనే పరిష్కరించుకొనబడును


Printed, Published & Owned by G. Anvesh, # 31-12-18/2, Anne Ramakoteswara Rao St., Machavaram, Vijayawada - 5200 004. Printed at Padmalaya Art Printers, Vijayawada - 2.




## 'మెరుపు' మాయమైనట్టేనా?

**రామ్‌చరణ్** హీరోగా ధరణి దర్శకత్వంలో రూపొందుతున్న 'మెరుపు' చిత్రానికి మొదటినుంచీ కష్టాలే ఎదురవుతున్నాయి. ఎన్నో కారణాల వల్ల ప్రాజెక్ట్ బాగా డిలే అవడంతో చిరెత్తిన కాజల్ మధ్యలోనే తప్పుకుంది. ఆమెను బ్రతిమాలి వెనక్కి తెచ్చుకునే ప్రయత్నం చేశారు కానీ వర్కవుట్ కాలేదు. సినిమా స్టోరీలో వున్నన్ని ట్విస్టులు ఈ సినిమాకి జరుగుతున్నాయి. అలాంటిదే మరో మలుపు ఈ సినిమాకి జరుగబోతోందని సమాచారం. ఆల్రెడీ కాజల్ బయటికి వెళ్లిపోయింది. ఇప్పుడు నిర్మాతలు డైరెక్టర్ ధరణిని బయటికి పంపే పనిలో పడ్డారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే ఇప్పటి వరకు సగం పాట షూటింగ్ మాత్రమే జరిగింది. ఆ సగం పాటకే 3 కోట్లు ఖర్చయిందట. ఇలా అయితే సినిమా పూర్తయ్యేసరికి ఎంత బడ్జెట్ అవుతుందోనని ఇప్పటి నుంచే టెన్షన్ పడుతున్న నిర్మాతలు ధరణికి గుడ్‌బై చెప్పాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా షూటింగ్ ఆగిపోయిందని ఆ మధ్య బాగా ప్రచారం జరిగింది. అలాంటిదేమీ లేదని చెప్పుకొచ్చారు నిర్మాతలు. అయితే జరిగిన పరిణామాలు చూస్తుంటే ఈ సినిమా ఉంటుందా అన్న డౌట్ సినీ వర్గాలకు కలుగుతోంది. దానికి తగ్గట్టుగానే చరణ్ కూడా 'మెరుపు' గురించి మాట్లాడితే ఒట్టు...!


## సమ్మర్‌లో గెలిచేదెవరో?




**ఈ వేసవికి** తెలుగులో పెద్ద హీరోల చిత్రాలు పోటాపోటీగా విడుదల కానున్నాయి. వీటిల్లో మొదటిగా పవన్ కళ్యాణ్ - జయంత్ సి. పరాన్జీ కాంబినేషన్‌లో హాస్య నటుడు గణేష్‌బాబు నిర్మిస్తున్న 'తీన్‌మార్' చిత్రాన్ని చెప్పుకోవాలి. ఆ తర్వాత మహేష్‌బాబుతో శ్రీను వైట్ల రూపొందిస్తున్న 'దూకుడు' చిత్రం కూడా ఈ వేసవిలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే, ఎన్టీఆర్ - మెహర్ రమేష్ కాంబినేషన్‌లో అశ్వినీదత్ నిర్మిస్తున్న 'శక్తి' కూడా సమ్మర్‌కే సందడి చేయనుంది. అయితే ఇక్కడ ట్విస్ట్ ఏమిటంటే.. ఈ ముగ్గురు హీరోలు నటించిన 'కొమరం పులి', 'ఖలేజా', 'బృందావనం' చిత్రాలు కూడా గతేడాది నెల్రోజుల వ్యవధిలో విడుదలయ్యాయి. పవన్, మహేష్‌ల సినిమాలు దారుణంగా దెబ్బతినడంతో ఎన్టీఆర్ సినిమా ఫర్వాలేదనిపించుకుంది. మళ్లీ ఇదే విధంగా ఈ సారి కూడా ఈ ముగ్గురే పోటీ పడుతుండడం విశేషం. ఇక ప్రభాస్ - కాజల్ జంటగా నటించిన 'మిస్టర్ పర్‌ఫెక్ట్' కూడా ఈ సమ్మర్‌కే వస్తోంది. అలాగే బన్నీ కాంబినేషన్ వివి వినాయక్ - అల్లు అర్జున్ కలయికలో అల్లు అరవింద్ నిర్మిస్తున్న 'బద్రినాథ్' కూడా ఈ వేసవికి వినోదాన్ని పంచేందుకు సన్నద్ధమవుతోంది. అదేవిధంగా, ఇటీవలే 'మిరపకాయ్' చిత్రంతో సూపర్‌హిట్‌ను సొంతం చేసుకున్న రవితేజ నటిస్తున్న 'వీర' కూడా వస్తోంది. ఇంతమంది హీరోలు పోటీపడుతున్నా... సంక్రాంతికి బొక్కబోర్లా పడ్డట్టే వీళ్లలో చతికిలపడేవారెందో.... సక్సెస్ బాట పట్టేదెందరో...

## కష్టాల్లో బాలయ్య సినిమా

**పరుచూరి** మురళి దర్శకత్వంలో బాలయ్య హీరోగా తెరకెక్కుతోన్న సినిమాకు అనుకోని కష్టాలు ఎదురయ్యాయి. కీర్తి క్రియేషన్స్ పతాకంపై ఈ సినిమా తెరకెక్కుతోండగా, ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తోన్న ఈ సినిమా కోసం విశాఖ పరిసర ప్రాంతాల్లోని ఓ జలాశయంలో భారీ సెట్‌ని నిర్మిస్తున్నారు. అటవీశాఖ అధికారుల అనుమతితో ఈ భారీ సెట్ నిర్మాణానికి చిత్రయూనిట్ పూనుకోగా, సెట్ నిర్మాణం జరుగుతుండగా, స్థానిక ప్రజానీకం ఆందోళన చేపట్టడంతో సెట్ నిర్మాణం ఉన్నపళంగా నిలిచిపోవాల్సి వచ్చింది. జలాశయంపై అక్రమ నిర్మాణాలు ఎలా చేపడ్తారంటూ ఆందోళనకారులు విరుచుకుపడ్డారు. దాంతో అధికారులూ తలలుపట్టుకున్నారు. సెట్ నిర్మాణం ఇకపై కొనసాగే అవకాశాల్లేకపోగా, ఇప్పటికే ఈ సెట్ నిర్మాణం కోసం వెచ్చించిన లక్షల రూపాయల ధనం వృధా అయినట్లే. అయినా, ఎంత వెరైటీ కోసం ప్రయత్నిస్తే మాత్రం సామాజిక బాధ్యత అంటూ ఉండక్కర్లేదా...? అంటూ చిత్ర దర్శకనిర్మాతలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సుమారు కోటి రూపాయలకు పైగానే ఈ సెట్‌కోసం నిర్మాత వెచ్చించినట్లు తెలుస్తోంది. ఎలాగోలా ఈ యిబ్బంది నుంచి గట్టెక్కాడో లేదో... మరో అపశ్రుతి ఎదురైంది. కెమెరామెన్ క్రేన్‌పైనుండి పడడం మరో షాక్. చూస్తుంటే... ఈ సినిమా మొదలైనప్పటి నుంచీ ఈ నందమూరి నట సింహానికి అన్నీ కష్టాలే ఎదురవుతున్నాయి. మరి చివరకు ఈ సినిమా ఎలా తయారవుతుందో అని నందమూరి అభిమానులు ఆందోళన చెందుతున్నారు.








## ఎన్టీఆర్‌తో బోయపాటి 'కత్తి'


**"సింహా"** సినిమాతో హిట్టు కొట్టినా, ఇంకో సినిమా లేకుండా పోయింది దర్శకుడు బోయపాటి శ్రీనుకి ఏడాది గడుస్తున్నా. వాస్తవానికి ఇదే హిట్టు ఇంకెవరికైనా దక్కి వుంటే, ఈపాటికి నాలుగైదు ప్రాజెక్ట్స్ చేతిలో పెట్టుకుని హడావిడి చేసేవారే.పాపం.. బోయపాటికి కాలం కలిసిరావడంలేదు. జూ.ఎన్టీఆర్‌తో తన తదుపరి సినిమా తెరకెక్కిస్తానంటూ చాన్నాళ్ళుగా హడావిడి చేయడంతోనే టైమ్ గడిచిపోయింది బోయపాటి శ్రీనుకి. ఎలాగోలా జూ. ఎన్టీఆర్‌ని కొంతమేర సంతృప్తి పర్చగలిగిన బోయపాటి శ్రీను, 'చురకత్తి' పేరిట ఓ టైటిల్‌ని తన కొత్త సినిమాకి ఫిక్స్ చేసినట్లు ఫిలింసర్కిల్స్‌లో గుసగుసలు విన్పిస్తున్నాయి. 'చురకత్తి' టైటిల్ చెత్తలా వుందని అప్పుడే ఎన్టీఆర్ అభిమానులు పెదవి విరిచేస్తున్నప్పటికీ ఇటీవలే ముహూర్తపు షాట్ జరిగిపోయింది. అభిమానుల సంగతి ఎలా ఉన్నా తన 'చురకత్తి'తో బోయపాటి వీర విహారం చేయనున్నాడు.



# నిప్పులతో చెలగాటమాడుతున్న రవితేజ

**ఒక్కమగాడు,** సలీమ్ లాంటి ఫ్లాప్ బస్టర్స్ ఇచ్చిన వైవిఎస్ చౌదరి నిర్మాతగా, సైనికుడు, వరుడు లాంటి డిజాస్టర్స్ అందించిన గుణశేఖర్ దర్శకత్వంలో హిట్ల హీరో రవితేజతో చేయబోతున్న లేటెస్ట్ మూవీ 'నిప్పు.' ప్రస్తుతం రవితేజ చేస్తున్న 'వీర' తర్వాత ఈ చిత్రం ప్రారంభమయ్యే అవకాశం కనిపిస్తోంది. వరుస హిట్స్‌తో తన రూట్‌లో ముందుకు దూసుకుపోతున్న రవితేజ... గుణశేఖర్, చౌదరిల సినిమా చెయ్యడం ఫిలింనగర్‌లో చర్చనీయాంశమైంది. ఫ్లాప్‌ల మీద ఫ్లాపులిస్తున్న ఇద్దరు డైరెక్టర్లతో సినిమా చెయ్యడం అంటే 'నిప్పు'తో చెలగాటమాడినట్టేనని ఫిల్మ్‌నగర్ వర్గాలు భావిస్తున్నాయి. తన నేరేషన్‌తో హీరోలను ఇట్టే పడేసే గుణశేఖర్, రవితేజను కూడా అలాగే ఒప్పించాడని తెలుస్తోంది. కథలో విషయం ఉంటే గానీ ఒకే చెప్పని రవితేజ ఈ సినిమా ఒకే చేశాడంటే సమ్‌థింగ్ ఉండే ఉంటుంది. మరి ఈ సినిమాతో చౌదరికి, గుణశేఖర్‌కి పెద్ద హిట్ వస్తుందంటారా?

# నితిన్ కూడా రెచ్చిపోతాడా?




**హీరోగా** ఫ్లాపుల్లో కొట్టుమిట్టాడుతున్న నితిన్, ఇక తానూ తెలంగాణా నినాదం అందుకోవాలని డిసైడ్ అయినట్లు సమాచారం. తెలంగాణా నినాదాన్ని ఎత్తుకోవడమంటే 'నన్ను తొక్కేశారు' అని ఏడవడమేనని నితిన్‌కి ఆయన సన్నిహితులు ఎక్కేస్తున్నారట. టాలీవుడ్‌లో తనను తొక్కేశారనీ, ఆంధ్రా ఆధిపత్యం ఎక్కువైపోయిందనీ, త్వరలోనే నితిన్ హడావిడి చేయబోతున్నాడనీ, ఈ విషయమై తెలంగాణాప్రాంత నేతల మద్దతూ నితిన్‌కి లభించనుందనీ గుసగుసలు వినిపిస్తున్నాయి టాలీవుడ్‌లో. బ్రహ్మానందంపై కస్సుమంటోన్న శివారెడ్డి వెనుకా కొందరు కరుడుగట్టిన తెలంగాణా వాదులున్నారనీ, వారే నితిన్‌ని రెచ్చగొడ్తున్నారనీ తెలుస్తోంది. ఈమధ్యన విశాఖలో జరిగిన ఓ సినిమా ఆడియో వేడుకల్లో తాను అన్ని ప్రాంతాలకూ చెందినవాడిననీ, తనను ఫలానా ప్రాంతానికి చెందిన వ్యక్తినని వేరుగా చూడొద్దని నితిన్ వేడుకున్న సంగతి అందరికీ గుర్తుండే ఉంటుంది. అయితే 'జై బోలో తెలంగాణ' సినిమా తర్వాత పరిస్థితి మారిపోయింది. ముందు ముందు తెలంగాణా నేపథ్యంలో మరిన్ని సినిమాలు రానుండడం, తెలంగాణ ప్రాంతం నుంచి దర్శక నిర్మాతలు సినిమాలు తీసేందుకు ఆర్థికంగా పుంజుకుంటుండడం పరిస్థితిలో మార్పు తెచ్చిందనే చెప్పాలి. ఆ కోణంలోనే నితిన్‌తో సినిమాని తెరకెక్కించేందుకు తెలంగాణ ప్రాంతానికి చెందిన ఓ ఎన్నారై ప్రయత్నిస్తున్నాడనీ, సినీ పరిశ్రమలోని సమైక్యవాదులపై రెచ్చిపోవాలనీ నితిన్‌ని రెచ్చగొడ్తున్నాడట. మరి, నితిన్‌కి తెలంగాణ మంత్రం పనిచేస్తుందా? తెలంగాణ నినాదం జపించి, నితిన్ సీమాంధ్రకు దూరమవుతాడా? ఈ ప్రశ్నలకు సమాధానం కాలమే చెప్పాలి.

# 'తీన్‌మార్'కు ఇబ్బందులు తొలగిపోయినట్టేనా?



**పవన్ కళ్యాణ్,** జయంత్‌ల 'తీన్‌మార్' టైటిల్‌కి మంచి రెస్పాన్సే వచ్చింది. అయితే ఈ టైటిల్ విషయంలో ఒక కొత్త విషయం తొంగి చూస్తోంది. ఈ టైటిల్ 'వాంటెడ్' చిత్రంతో దర్శకుడిగా పరిచయమైన బి.వి.ఎస్. రవి తన నెక్స్‌ట్ మూవీ కోసం రిజిష్టర్ చేయించుకున్నాడట. లవ్ ఆజ్ కల్ చిత్రానికి రీమేక్‌గా గణేష్‌బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి లవ్‌లీ, ఖుషీగా టైటిల్స్‌ను వర్కింగ్ టైటిల్స్‌గా వాడిన సంగతి తెలిసిందే. ఇటీవల ఈ చిత్రం టైటిల్‌ను 'తీన్‌మార్'గా ఎనౌన్స్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న బి.వి.ఎస్. రవి మొదట షాక్ అయినప్పటికీ పవన్ కళ్యాణ్ అంటే తనకు ఉన్న ఇష్టం వల్ల ఆ టైటిల్ గురించి ఎలాంటి కామెంట్ చెయ్యలేదని అతని సన్నిహితులు చెప్పినట్లు ఫిలింనగర్‌లో చెప్పుకుంటున్నారు. రవి ఈ టైటిల్ గురించి పెదవి విప్పి వుంటే మరో టైటిల్ వివాదం ఛానల్స్‌లో మారుమోగిపోయేదన్నమాట.

# ఛార్మీ కోరిక తీర్చేవారెవరో...?



**టాలీవుడ్** ఛార్మింగ్ బ్యూటీ ఛార్మీ బికినీలో కనిపించబోతుందా? అవుననే అంటున్నాయి పరిశ్రమ వర్గాలు. తన అందంతోనూ, ఆకట్టుకునే నటనతోనూ తనకంటూ ఫ్యాన్స్‌ను ఏర్పరచుకున్న ఛార్మీ కొన్నాళ్లుగా హిట్‌లు లేక కొట్టుమిట్లాడుతోంది. సరైన బ్రేక్ కోసం ఎదురు చూస్తోంది. తనకి హిట్ ఇచ్చే కథలో వెంటనే నటించడమే కాదు, పాత్ర డిమాండ్ చేస్తే బికినీకి కూడా సై అంటోందట. ఈ మాట అన్నాక మన తెలుగు నిర్మాతలు ఆలస్యం చేస్తారా? అలాంటి కథ వెదికే పనిలో పడరూ. ఇటీవలే ఛార్మీ మరో ఇంట్రెస్టింగ్ విషయం చెప్పిందండోయ్... తనకు కమల్‌హాసన్‌లా ఒకే సినిమాలో పది పాత్రలలో నటించాలని వుందట. నిర్మాతలూ... ఈ విషయం వింటున్నారా?

# మరో నమితలా సలోని



**'దిల్ పరదేశీ హోగయా'** అంటూ బాలీవుడ్ తెరంగేట్రం చేసిన సలోని.. ఆ చిత్రం బాలీవుడ్‌లో అవకాశాలను తీసుకురాక పోవడంతో.. 'ధన51'తో టాలీవుడ్ స్క్రీన్‌పై మెరిసింది. ఈ చిత్రం తర్వాత తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో ప్రాధాన్యత లేని పాత్రల్లో నటించి చివరికి రాజమౌళి దృష్టిలో పడి అతని 'మర్యాదరామన్న'లో ఛాన్స్ కొట్టేసింది.. ఈ చిత్రంలో కాస్త నాజూకుగా కనిపించిన సలోని ప్రస్తుతం నటిస్తున్న 'తెలుగమ్మాయి'లో బాడీ బాగా పెంచేసి బొద్దుగా కనిపిస్తోంది. ఈ మధ్య రిలీజ్ చేసిన 'తెలుగమ్మాయి' స్టిల్స్‌లో సలోనిని చూసిన వాళ్లంతా 'మర్యాదరామన్న' వంటి హిట్ చిత్రం తర్వాత కూడా సలోనికి సరైన అవకాశాలు రాకపోవడం వల్లే.. ఆమె తన బాడీని మెయింటైన్ చేయలేక కంట్రోల్ తప్పుతోందని గుసగుసలాడుకుంటున్నారు.. మరి ఈ గుసగుసలు వినైనా సలోని.. తన బాడీని కంట్రోల్‌లో పెట్టుకుంటుందో.. లేక మరో నమితలా తయారవుతుందో...!

# గగనంపై ఓ 'రచయిత్రి' రగడ

**నాగార్జున** హీరోగా ప్రయోగాత్మక చిత్రంగా తెరకెక్కి... ఎట్టకేలకు ఫిబ్రవరి 11న ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం గగనం. ఈ మధ్య ఏ చిత్రం విడుదలైనా... ఈ చిత్ర కథ నాదంటూ కొందరు మీడియా ముందుకు రావడం సహజమైపోయింది. అలాంటిది... విడుదల చేయడానికి ఎన్నో సందేహాలను ఎదుర్కొని మరీ విడుదలైన ఈ ప్రయోగాత్మక చిత్రంకూ జగడం తప్పడం లేదు. ఈ రోజు శకుంతల అనే రచయిత్రి... 'గగనం' చిత్రకథ నాదంటూ... ఈ కథ 2000వ సంవత్సరంలో మయూరి అనే మాగ్జయిన్‌లో కూడా ప్రచురించబడిందంటూ... అప్పటి ప్రతులను చూపించి మరీ మీడియా ముందు రగడకు దిగింది. ఇప్పటికే విడుదలైన అన్ని చోట్ల మంచి టాక్‌తో గగన విహారం చేస్తున్న ఈ చిత్రంకు సడెన్‌గా ఈ సమస్య వచ్చి పడడంతో దిల్‌రాజు తలపట్టుకుంటున్నాడు. రచయిత్రి ఆధారాలతో సహా ఆరోపించడంతో... చేసేది లేక దిల్‌రాజు ఆమెను చర్చలకు పిలిచినట్లు సమాచారం.




# ఎన్టీఆర్‌లో వినూత్న శక్తి


**మరికొద్దిరోజుల్లో** ఎన్టీఆర్ నటించిన ప్రతిష్టాత్మక చిత్రం 'శక్తి' విడుదలకు సన్నాహాలు పూర్తిచేసుకుంటోంది. త్వరలోనే ఆడియో ఆవిష్కరణను భారీఎత్తున ఆవిష్కరించాలని నిర్మాత అశ్వనీదత్ భావిస్తున్నాడు. 'అదుర్స్', 'బృందావనం' తర్వాత వచ్చే ఎన్టీఆర్ సినిమా ఏ రేంజ్‌లో ఉంటుందో అని అభిమానులు కూడా ఆత్రంగా ఎదురుచూస్తున్నారు. కథాపరంగా సినిమా ఎలా ఉండబోతోందో ఇంతవరకూ చాలా సస్పెన్స్‌గానే ఉంచగలిగారు. గత సంవత్సరం ఫిబ్రవరి 6వ తేదీన షూటింగ్ ప్రారంభించిన శక్తి చిత్రం గత సంవత్సరాంతంలో వచ్చిన షూటింగ్‌ల ఒడిదుడుకుల వలన కొంతగ్యాప్ వచ్చి శక్తి పబ్లిసిటీ క్యాంపెయిన్ కూడా ఆవిష్కరించేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రం ఆడియో ఆవిష్కరణ హైదరాబాద్‌లోగానీ గుంటూరులోగానీ జరపవచ్చని సమాచారం. మొత్తానికి త్వరలోనే ఓ ఇంటివాడు కాబోతున్న ఎన్టీఆర్‌కు ఈ 'శక్తి' నూతన శక్తిని ఇవ్వనుందనే టాక్ సినీ వర్గాల్లో వినిపిస్తోంది.



# మళ్లీ ఆ రేంజ్ హిట్ కోసం తపిస్తున్న నాగ్

**ఎప్పుడో** ఇరవై ఏళ్ల క్రితం 'శివ' సాయంత్రం మొదలైందట. మళ్లీ ఇన్నాళ్లకు 'ధమరుకం' చిత్రం అదే టైమ్‌కు మొదలైంది. సాధారణంగా సినిమా ఓపినింగ్స్ ఎప్పుడూ ఉదయం పూట మొదలవుతుంటాయి. సాయంత్రం మొదలు కావడం చాలా అరుదు. రాంగోపాల్‌వర్మను దర్శకుడిగా పరిచయం చేస్తూ రూపొంది, సంచలన విజయం సాధించిన 'శివ' తర్వాత ఇప్పుడు నాగార్జున 'ధమరుకం' కూడా అన్నపూర్ణ స్టూడియోలో సాయంత్రం అట్టహాసంగా మొదలైంది. ఒకప్పుడు తన చిత్రాలకు ఇంగ్లీష్ టైటిల్స్ మాత్రమే పెట్టించుకుంటూ వచ్చిన నాగార్జున ఇప్పుడు ఏరికోరి తన చిత్రాలకు తెలుగు టైటిట్స్ పెట్టించుకుంటున్న విషయం తెలిసిందే. 'రగడ', 'గగనం', 'రాజన్న' చిత్రాల అనంతరం నాగార్జున నటిస్తున్న చిత్రం 'ధమరుకం'. 'జగదేక వీరుడు - అతిలోక సుందరి' తరహాలో సోషియో ఫాంటసీ చిత్రంగా రూపొందుతున్న ఈ చిత్రంలో అనుష్క దేవకన్యగా తన అందాలతో మంత్రముగ్ధులను చేయనున్నది. ఇందుకోసం తన అందాలను మరింత నాజూకుగా తీర్చిదిద్దుకుంటున్నదట అనుష్క. అంటే..... మరోసారి 'జగదేక వీరుడు అతిలోక సుందరి'ని తెరపై వీక్షించవచ్చున్నమాట.

# మనోజ్ సినిమాలో... బాలకృష్ణ




**బిందాస్,** ఝుమ్మంది నాదం ఇచ్చిన పాజిటివ్ రిజల్ట్స్‌తో కొత్త ఉత్సాహంతో ఉన్న మంచు మనోజ్‌కి మరింత ఆనందాన్ని కలిగించే విషయం ఏమిటంటే... తన తరువాత మూవీలో నందమూరి బాలకృష్ణ ఓ ముఖ్యపాత్ర పోషించడం. ఆశ్చర్యపోతున్నారా? ఇది నిజంగా నిజం. మనోజ్ హీరోగా చేస్తున్న 'ఊ కొడతారా... ఉలిక్కిపడతారా...' చిత్రంలో చాలా కీలకమైన పాత్ర కోసం



బాలకృష్ణను సంప్రదించి ఆ క్యారెక్టర్ ప్రాముఖ్యతను వివరించి, ఆయన్ని ఆ క్యారెక్టర్ చెయ్యడానికి ఒప్పించాడట. సినిమాకి ప్రాణంలాంటి ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌లో బాలకృష్ణ కనిపిస్తాడని తెలుస్తోంది. హీరో అయిన తర్వాత ఇంతవరకు ఏ చిత్రంలోనూ గెస్ట్ అప్పియరెన్స్ ఇవ్వని బాలకృష్ణ ఈ సినిమాలో చేయడానికి ఒప్పుకోవడం విశేషమనే చెప్పాలి. నందమూరి అభిమానులకు ఇదో ఎక్స్‌క్లూజివ్ న్యూస్.

# విశ్వరూపం ప్రదర్శిస్తున్న ప్రియమణి


**మణిరత్నం** రూపొందించిన 'రావణ్',,, రామ్‌గోపాల్ వర్మ రూపొందించిన రచ్చచరిత్ర... అదే రక్తచరిత్ర ఈ రెండు సినిమాలతో మూడు భాషల్లో హీరోయిన్‌గా తన దశ తిరుగుతుందనుకుంది హాట్ హాట్ సెక్సీ లేడీ... ప్రియమణి. ఈ రెండు చిత్రాలు మూడు భాషల్లోనూ తనకు పేరుని తీసుకురాలేకపోవడంతో ఇక లాభం లేదని ఉన్నదంతా... ఎలాంటి బిడియం లేకుండా చూపించడానికి సిద్ధమైన ప్రియమణి సినిమా సినిమాకి తన మేనేజర్‌కూ రెమ్యూనరేషన్ ఇవ్వాలని వసూలు చేస్తోందట. ఈ విషయంలో మేనేజర్‌పై ఈవిడ గారికి స్పెషల్ ఇంట్రెస్ట్ ఎందుకో అని సినీ వర్గాలు చెవులు కొరుక్కుంటున్నాయి. రీసెంట్‌గా రగడలో పద్ధతిగా కనిపించినట్లే కనిపించి... అదంతా నిజం కాదని... నేను ఇలానే ఉంటానని తన అందాల విశ్వరూపం ప్రదర్శించిన ప్రియమణి... రాబోయే 'రాజ్' చిత్రంలోనూ హైరేంజ్ అందాల ప్రదర్శన ఇచ్చిందని సినీ వర్గాలు చెప్పడంతో పాటు.... ఇప్పటి వరకు విడుదలైన ట్రైలర్స్ కూడా 'రాజ్'కి ప్రియమణే అన్నీ అనేట్లుగా ఉన్నాయి. అంటే... మొత్తానికి పిచ్చపిచ్చగా అందాల్ని ఆరబోసిందన్నమాట.




**ఐటమ్‌గర్ల్‌గా** కెరీర్‌ని స్టార్ట్ చేసిన 'పోకిరి'లో 'ఇప్పటికింకా నా వయసు' పాటతో ఫుల్‌ఫ్లెడ్జ్‌డ్ ఐటమ్‌గర్ల్ అయిపోయింది ముమైత్‌ఖాన్. లెక్కకి మించిన ఐటమ్‌సాంగ్స్‌తో ప్రేక్షకుల్ని అలరించిన ముమైత్‌ఖాన్ అంటే జనానికి కూడా మొహం మొత్తింది. ఇక నీ డాన్సులు, ఒంపులు చూడలేకపోతున్నాం అంటూ వెనక్కి పంపేశారు. ఛాన్సులు లేక ఖాళీగా ఉన్న ముమైత్‌ఖాన్ వ్యాపార రంగంలో అడుగు పెట్టింది. బిజినెస్ సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతున్నప్పటికీ మేకప్‌కి అలవాటు పడిన ప్రాణం కాబట్టి సినిమాల వైపే ఆమె మనసు పీకుతూ ఉంది. వెంటనే తనని ఇండస్ట్రీకి పరిచయం చేసిన పూరీ ముందు వాలిపోయింది. తన బాధ చెప్పుకుంది. ముమైత్‌ఖాన్‌ను ఈసారి విలన్‌గా ఇంట్రడ్యూస్ చెయ్యాలని డిసైడ్ అయ్యాడు. 'నేను నా రాక్షసి' చిత్రంలో మెయిన్ విలన్ క్యారెక్టర్ ముమైత్‌తో చేయించాడు. ఐటమ్‌గర్ల్‌గా పూరి చిత్రంతోనే పరిచయం అయిన ముమైత్ ఇప్పుడు విలన్‌గా కూడా అతని చిత్రం ద్వారానే పరిచయం కావడం సంతోషంగా ఉందంటోంది. ఇక లేడీ విలన్‌గా తెలుగు ఇండస్ట్రీని దున్నేయొచ్చు అనుకుంటోంది. ఆ సినిమా రిలీజ్ అయితే గానీ ముమైత్ భవిష్యత్తు ఏమీటో తెలియదు మరి....!

# విలన్‌గా ముమైత్...










# కసరత్తులతో బిజీబిజీగా ఉన్న టాలీవుడ్ దర్శకులు






'హమ్మయ్య.. సినిమా పూర్తయ్యింది' అని రిలాక్సయ్యేలోపు 'వాట్ నెక్ట్స్?' అనే ప్రశ్న తలెత్తుతుంది. మళ్లీ తదుపరి సినిమా కోసం కథా చర్చలు మొదలైపోతాయి. పిచ్చాపాటి కబుర్లు చెప్పుకున్నట్లుగా మొదలయ్యే ఈ చర్చలు చివరికి కసరత్తుల మాదిరిగా రూపాంతరం చెందుతాయి. మన తెలుగు చిత్ర సీమలో కొందరు అగ్ర దర్శకులు ప్రస్తుతం ఇటువంటి కసరత్తులతో మునిగితేలుతుంటే.. మరికొందరు కసరత్తులు పూర్తి చేసిన కథలకు చిన్న చిన్న మరమ్మత్తులు చేస్తూ త్వరలో సెట్స్ మీదకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఆ దర్శకులెవరో చూద్దాం...

**బి. గోపాల్** : 'మస్కా' విడుదలైన దగ్గర్నుంచి ప్రముఖ దర్శకులు బి.గోపాల్ చేస్తూ వచ్చిన కథాకసరత్తులు ఓ కొలిక్కి వచ్చాయని తెలుస్తోంది. అతి త్వరలోనే ఈయన దర్శకత్వం వహించే చిత్రం మొదలుకానుంది. 'సమరసింహారెడ్డి', 'నరసింహనాయుడు' వంటి సంచలన విజయాలు సాధించిన బి.గోపాల్.. ఆ స్థాయి విజయం కోసం వేచి చూస్తున్నాడు.

**కోడిరామకృష్ణ** : అన్ని తరహా చిత్రాలను రూపొందించడంలోనూ సిద్ధహస్తులైన కోడి రామకృష్ణ దర్శకత్వంలో రూపొంది విజయదుందుభి మ్రోగించిన 'అరుంధతి' విడుదలై ఒకటిన్నర సంవత్సరం కావస్తోంది. అయినా తదుపరి చిత్రం మొదలు కాలేదు. మళ్లీ 'అరుంధతి' స్థాయి విజయం అందుకోవాలనే ఆలోచనతో ఉన్న కోడి రామకృష్ణ.. అందుకు తగిన కథను సిద్ధం చేసుకోవడంతో తలమునకలై ఉన్నాడు.

**యస్.వి.కృష్ణారెడ్డి** : ఎన్నో అసాధారణ విజయాలు సొంతం చేసుకున్న మరో ప్రముఖ దర్శకులు యస్.వి.కృష్ణారెడ్డి 'మస్త్' అనంతరం తన దర్శకత్వంలో రూపొందే చిత్రం కోసం కథాకసరత్తులు చేస్తున్నారు. ఆ మధ్య ఓ అంతర్జాతీయ ప్రాజెక్ట్ కోసం విదేశాలలో గడిపి వచ్చిన కృష్ణారెడ్డి.. మళ్లీ తెలుగు ప్రాజెక్ట్ కోసం కుస్తీలు పడుతున్నాడు. వివరాలు త్వరలోనే వెల్లడికావచ్చు.

**పూరి జగన్నాథ్** : 'గోలీమార్'తో ఘనవిజయం సొంతం చేసుకున్న పూరి జగన్నాధ్ ప్రస్తుతం అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ కోసం కథను సిద్ధం చేసే పనిలో ఉన్నాడు. నయం కాని అనారోగ్యానికి లోనై తండ్రి మరణించడంతో... ఆ బాధ నుంచి తేరుకున్న వెంటనే పూరీ చిత్రానికి సంబంధించిన ప్రకటన వెలువడవచ్చు. బెల్లంకొండ సురేష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడంటున్నారు.

**బోయపాటి శ్రీను** : 'సింహా'తో సంచలన విజయం సాధించిన బోయపాటి శ్రీను తన తదుపరి చిత్రాన్ని ఎన్టీఆర్‌తో రూపొందించే అవకాశాన్ని స్వంతం చేసుకోవడం తెలిసిందే. ఇటీవలే ఈ సినిమా ముహూర్తం జరుపుకుంది.

**గుణశేఖర్**: 'చూడాలని ఉంది', 'ఒక్కడు' వంటి బ్లాక్‌బస్టర్ హిట్స్ ఇచ్చిన గుణ శేఖర్‌ను తాజా చిత్రం 'వరుడు' కూడా తీవ్రంగా నిరాశపరిచింది. ఈ నేపథ్యంలో దర్శకుడిగా తన పూర్వ వైభవాన్ని పొందేందుకు గుణశేఖర్ కథాచర్చల్లో మునిగితేలుతున్నాడు.


**శ్రీనివాస్‌రెడ్డి** : 'అదిరిందయ్యా చంద్రం', 'టాటా బిర్లా మధ్యలో లైలా', 'యమగోల మళ్లీ మొదలైంది' వంటి సూపర్‌హిట్స్ ఇచ్చిన దర్శకుడు శ్రీనివాస్ రెడ్డి కూడా ఆ స్థాయి విజయాన్నిచ్చే సబ్జక్ట్ కోసం చేసిన కసరత్తులు ఒక కొలిక్కి రావడంతో నాగ్‌తో 'ఢమరుకం' మ్రోగించే పనిలో పడ్డ సంగతి తెలిసిందే.


**కరుణాకరన్**: 'ఉల్లాసంగా... ఉత్సాహంగా', 'డార్లింగ్' చిత్రాల విజయంతో మంచి ఉత్సాహంగా ఉన్న కరుణాకరన్.. తన తదుపరి చిత్రాన్ని రామ్‌తో రూపొందించనున్నారని, ఇందుకు సంబంధించి కథాచర్చలు జోరుగా జరుగుతున్నాయని తెలుస్తోంది.

**కృష్ణవంశీ** : శ్రీకాంత్‌తో తీసిన 'మహాత్మ' తీవ్రమైన నిరాశను కలిగించడంతో ఆ తరువాత రకరకాల హీరోల పేర్లతో రకరకాల టైటిల్స్ వినిపించాయి. కానీ వాళ్లెవరితోనూ కాకుండా చిత్రంగా గోపీచంద్‌తో సినిమా మొదలెట్టే ప్రయత్నాల్లో ఉండడం విశేషం.


అలాగే.. ప్రముఖ దర్శకులు తేజ 'కేక' అనంతరం చిత్రం కోసం. 'ఆంజనేయులు' చిత్రం తర్వాత చిత్రం కోసం పరశురామ్, 'కొత్త బంగారులోకం' తో దర్శకుడిగా పరిచయమైన శ్రీకాంత్ అడ్డాల కూడా తన రెండో చిత్రం కోసం బంగారం లాంటి సబ్జెక్టులు సిద్ధం చేసుకుంటున్నాడని తెలుస్తోంది!













# సీక్వెల్స్ నిర్మాతలకు రక్షా...? శిక్షా...?




**సీక్వెల్స్** అనేవి ఎప్పుడూ బాక్సాఫీస్‌కు హాట్ ఫేవరెట్స్. ఎందుకంటే ఆల్రెడీ హాట్ అయిన కాన్సెప్టునో, టైటిల్‌నో బేస్ చేసుకుని ఈ సీక్వెల్స్ మన ముందుకు మొహమాటం లేకుండా దూకుతుంటాయి. దాంతో ఈచిత్రాలు నిర్మాణ సమయం లోనే మంచి పబ్లిసిటీని, క్రేజ్‌ని సంపాదించి ఓపెనింగ్స్ పరంగా ప్లస్ అవుతాయి. అదే సమయంలో హైప్‌ని కూడా క్రియేట్‌చేసి ఒరిజనల్ సినిమాతో ప్రేక్షకుడిని పోల్చి చూసుకునేలా చేసే ప్రమాదం కూడా తెచ్చిపెడుతుంటాయి. దాంతో హిట్ ఐడియా అనుకున్న ఆ నిర్ణయం ఆ తర్వాత పెద్ద ఫ్లాప్ ప్లాన్‌గా మారిపోతుంది. సీక్వెల్ అంటేనే కొనసాగింపు అని అర్థం. సక్సెస్‌ను కొనసాగించాలని ఆలోచన వచ్చినప్పుడు క్యాష్ చేసుకోవాలనుకున్నప్పుడు మొదటి సినిమా ఆలోచనలు, రూపకర్తలను వీడకుండా వెంబడిస్తున్నప్పుడు సీక్వెల్స్ ఊపిరి పోసుకుంటుంటాయి. అలాగని తీసిన ప్రతి సీక్వెల్స్ విజయం సాధిస్తుందా అంటే చెప్పలేం. ఛాన్సెస్ ఫిఫ్టీ ఫిఫ్టీ ఉంటాయి.

హిందీలో సీక్వెల్స్ వరుస విజయాలు సాధిస్తుంటే.. తెలుగులో సీక్వెల్స్ నామరూపాలు లేకుండా పోతున్నాయి. ఇక రీసెంట్‌గా బాలీవుడ్ సినిమాలకి సీక్వెల్స్ బాగా లాభసాటి అని 'గోల్‌మాల్-3' మరోమారు నిరూపించింది. 2006లో విడుదలైన గోల్‌మాల్ చిత్రం 29.75 కోట్లు సంపాదిస్తే, ఆ చిత్రం సీక్వెల్ గోలీమాల్ రిటర్న్స్ (2008) వచ్చేసరికి కలెక్షన్స్ 51.75 కోట్లకు దారితీసాయి. ఇప్పుడు మూడో సీక్వెల్‌గా వచ్చిన గోల్‌మాల్ - 3 (2010) దాదాపు 105 కోట్ల వరకూ వసూలు చేయవచ్చని అంచనా వేస్తున్నారు. ఇక గతంలోనూ హెరాఫెరీ (2000) చిత్రం 10.75 కోట్లు సంపాదిస్తే ఫిర్ హేరా ఫెరీ (2006) 41.75 కోట్లు తెచ్చిపెట్టి పెద్ద విజయం సాధించింది. ఇక మున్నాభాయ్ ఎంబిబిఎస్ (2003) 21.25 కోట్లు సంపాదిస్తే... లగే రహో మున్నాభాయ్ (2006) 71 కోట్లతో రికార్డు క్రియేట్ చేసింది. ఇక హృతిక్ రోషన్ కోయి మిల్‌గయా (2003) 42 కోట్లు ఆర్జిస్తే... దానిని సీక్వెల్‌గా వచ్చిన రెండో భాగం క్రిష్ (2006) 69.25 కోట్లు వసూలు చేసింది. అలాగే ధూమ్ (2004) 19.50 కోట్లు తెస్తే, ధూమ్-2 (2006) 80 కోట్ల లాభం తెచ్చింది. ఇలా చాలా వరకు సీక్వెల్స్ హిందీలో లాభాలనే తెచ్చిపెట్టి, ఇప్పుడు హౌస్‌ఫుల్ - 2, డాన్ - 2, దోస్తానా - 2, మర్డర్ - 2, జన్నత్ - 2 వంటి చిత్రాల సీక్వెల్స్‌కు సై అన్నాయి.

హాలీవుడ్‌లో చూస్తే.. జేమ్స్‌బాండ్, స్టార్ వార్స్, ఇండియానా జోన్స్, ది టెర్మినేటర్, బాట్‌మాన్, ది లార్డ్ ఆఫ్ ది రింగ్స్, పైరేట్స్ ఆఫ్ ది కారేబియన్, ది మాట్రిక్స్, స్పైడర్‌మాన్, జురాసిక్‌పార్క్ సీక్వెల్స్ చిత్రాలుగా వచ్చి ప్రేక్షకాదరణ పొందాయి. ఇటీవలే హ్యారీ పొట్టర్ ఏడో సీక్వెల్ కూడా విడుదల అయింది. అక్కడ సీక్వెల్ అనేది ఎవర్‌గ్రీన్ సబ్జెక్ట్. మరో పక్క ప్రపంచ ప్రసిద్ధ దర్శకుడు జేమ్స్ కెమెరాన్... అవతార్ చిత్రానికి సీక్వెల్ రెడీ చేస్తున్నాడు. అయితే ఈ సీక్వెల్స్ విషయమై సినీ మేధావులు మాత్రం సీక్వెల్ తీయాలనే ఆలోచన రావడం అంటే వారిలో సృజన శక్తి చరమ దశకి చేరుకుంటోందని అర్థం చేసుకోవాలని విమర్శిస్తున్నారు. అలాగే ప్రపంచంలో ఇంకా ఎన్నో తీయదగ్గ కథలు, ఊహాలు, ఆలోచనలు, సమస్యలు ఉండగా తీసిందే తీయాలనుకోవడం ఎంతవరకు సబబు అని వారి వాదన. అయితే ఇది కాన్సెప్ట ఓరియెంటెడ్ సీక్వెల్స్‌కే వర్తిసాయి.





తెలుగులో మాత్రం మనీ మనీ, శంకర్‌దాదా జిందాబాద్, ఆర్య-2, విలేజ్‌లో వినాయకుడు, గాయం-2 చిత్రాలు సీక్వెల్స్‌గా వచ్చి ప్రేక్షక ఆదరణ పొందలేక పోయాయి. అంటే తెలుగువారికి ఈ సీక్వెల్ కాన్సెప్ట్ నచ్చడం లేదా? లేక సీక్వెల్ గా వచ్చిన సినిమానే నచ్చడం లేదా అన్నది సీక్వెల్ ఫిల్మ్ మేకర్స్ వేసుకోవాల్సిన ప్రశ్న. సీక్వెల్‌ని కార్పొరేట్ స్ట్రాటజీగా వర్ణించేవారు ఉన్నారు.


ఇక సీక్వెల్ అయినా రీమేక్ అయినా మరొకటి అయినా జనాల్ని థియేటర్ వరకూ లాక్కొచ్చే వరకే సాయపడతాయన్నది నమ్మి తీరాల్సిన నిజం. ఆ తర్వాత థియేటర్‌లో ప్రేక్షకుడు కూర్చున్న తరువాత లైట్లు ఆపి సినిమా ప్రారంభించాక, అతని ఆలోచనలు మొత్తం తాను చూస్తున్న కొత్త చిత్రంపైనే కేంద్రీకృతం అవుతాయి. సినిమా మనస్సుకి పడితే చప్పట్లు కొడతాడు. అయితే సీక్వెల్‌లో క్లిక్ అయిన పాత్రలు కొనసాగిస్తే... వెంటనే కనెక్టు అవుతాడు.

బ్రహ్మానందం తెరపై కనపడగానే కామెడీని ఎలా ఎక్స్‌పెక్ట్ చేస్తాడో అలా హిట్టయిన పాత్రని చూడగానే అంతకు ముందు ఆ పాత్ర భావోద్వేగాలకు, ఎమోషన్స్‌కు లాగ్‌ఆన్ అవుతాడు. దాంతో పాత్ర ఐడెంటిటీ దొరికి వెంటనే లీనమవడానికి సాధ్యమవుతుంది. ఆ స్టేజి దాటిన తర్వాత యథాప్రకారం కథ, కథనం, విజువల్స్‌తో కొత్త సినిమా చూసినట్లే ఫీలౌతాడు. కాబట్టి ఎంత సూపర్‌హిట్ సినిమా సీక్వెల్ అయినా సేఫ్‌జోన్‌గా భావిస్తే ప్రమాదమే.

విషయానికొస్తే.... విజయం సాధించిన రక్త చరిత్ర సీక్వెల్స్ రక్తచరిత్ర-2 విడుదలైంది కానీ ప్రేక్షకులు మాత్రం ఈ సినిమాపై అంతగా ఆసక్తి చూపించలేదు. దాంతో రక్తచరిత్ర-3 తీసే ప్రయత్నాన్ని వర్మ విరమించుకున్నట్లు స్పష్టమౌతోంది. అలాగే చంద్రముఖి సీక్వెల్ 'నాగవల్లి' కూడా బాక్సాఫీస్‌ని పలకరించింది. ఇది కూడా అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఇక మనీ చిత్రం రెండో సీక్వెల్‌గా మనీ మనీ మోర్ మనీ అనే సీక్వెల్ కూడా ప్రారంభమైంది. కనీసం ఈకొత్త సీక్వెల్ అయినా విజయం సాధిస్తేనే ఇంకొన్ని సీక్వెల్స్ ప్రాణం పోసుకుంటాయి.

**తెలుగులో సీక్వెల్స్‌కు సక్సెస్ తెచ్చిపెట్టే సత్తా లేదనేది ఇప్పటికి ఎన్నోసార్లు ఋజువవుతూ వచ్చినా ఎప్పటికప్పుడు ఎవరో ఒకరు ఏదో ఒకదానికి సీక్వెల్ తీస్తూనే ఉన్నారు. ప్రేక్షకులు దాన్ని ఛీకొడుతూనే ఉన్నారు. మరి ఈ సీక్వెల్స్‌ని ఇంకెంతకాలం టాలీవుడ్ నిర్మాతలు నమ్ముకుంటారో చూద్దాం.**





# పులి, ఖలేజాకి అక్కడ పడ్డాడు...

**తెలుగులో** విలన్, వీడే చిత్రాలతో నిర్మాతగా మారిన ఫైనాన్షియర్ శింగనమల రమేష్ తమిళంలో పోకిరిని రీమేక్ చేసి సూపర్‌హిట్ కొట్టాడు. విజయ్‌తో సినిమా తీసి హిట్ కొట్టేసరికి తెలుగులోనూ అలాగే టాప్ హీరోలతో సినిమా చేయాలని అతనికి బుద్ధి పుట్టింది. ఒక్కసారిగా తారాపథంలోకి చేరుకోవాలనే ఆశతో పవన్‌కళ్యాణ్, మహేష్‌బాబుతో ఏకకాలంలో సినిమాలు మొదలుపెట్టాడు. తెలుగు చిత్ర సీమలో పరమ బద్ధకిస్టు హీరోలుగా ముద్రపడ్డ ఇద్దరితో సినిమాలు మొదలు పెట్టడం ఎంత తప్పనేది శింగనమల రమేష్‌కి తర్వాత తెలిసొచ్చింది. ఏళ్లకు ఏళ్లు, రీళ్లకు రీళ్లు వృధా చేసుకున్న తరువాత ఎట్టకేలకు గత ఏడాది నెల గ్యాప్‌లో పులి, ఖలేజా వెలుగు చూశాయి. అయితే అన్నేళ్లు తీసినందుకైనా కనీసం కొన్ని రోజులు కూడా థియేటర్లలో నిలవలేక అట్టర్‌ప్లాపయ్యాయి. ఈ దెబ్బకి మళ్లీ శింగనమల తెలుగు సినిమా తీయకుండా అచ్చివచ్చిన అరవ పరిశ్రమలో తేలాడు. విక్రమ్ హీరోగా సుశీ దర్శకత్వంలో ఒక త్రిభాషా చిత్రానికి శ్రీకారం చుడుతూ ఇక్కడ పోగొట్టుకున్న డబ్బుకి అక్కడ పరిష్కారం వెతుక్కుంటున్నాడు. అక్కడా రివర్స్ అయితే ఇక రమేష్ ఎటువైపు ప్రయాణం పెట్టుకుంటాడో, ఎవరిని నమ్ముకుంటాడో తెలీదు. కనీసం టాలీవుడ్ ఛీకొట్టినా కోలీవుడ్ అయినా ఈ వీర ప్రొడ్యూసర్‌ని ఆదుకుంటుందేమో?



# పూనమ్‌కు పిచ్చెక్కుతోంది...


**నాలో** లేనివి ఏమిటి? వాళ్లలో ఉన్నవి ఏంటి? ఎందుకు వాళ్లకు అవకాశాల మీద అవకాశాలొస్తున్నాయి? వాళ్లకెందుకు లక్షలకు లక్షలు రెమ్యూనరేషన్ ఇస్తున్నారు? నాకు మాత్రం ఎందుకు ఫ్రీగా నటిస్తానన్నా ఛాన్సులు ఇవ్వడం లేదు? అని ఆలోచించి ఆలోచించి... పూనమ్‌కౌర్‌కు పిచ్చెక్కినట్లుంది. తనలో ఉన్నవేంటో చూపించడానికి డిసైడైపోయింది. తన అందాలను ప్రత్యేకంగా మెరుగులు దిద్దుకుని మరీ వాటిని కెమెరాల ముందు ఆరబోసి, అందరి దృష్టినీ విశేషంగా ఆకట్టుకుంటోంది. యన్‌వి. కృష్ణారెడ్డి 'మాయాజాలం' చిత్రంతో దీప అనే పేరుతో హీరోయిన్‌గా పరిచయమైన పూనమ్‌కౌర్.... ఆ చిత్రంతో ప్రేక్షకుల్ని మాయాజాలం చేయలేకపోయింది. ఆ తర్వాత ఒకటిరెండు చిత్రాల్లోనూ మెయిన్ హీరోయిన్‌గా నటించిన పూనమ్.... అవి కూడా కలిసి రాకపోవడంతో సెకండ్ హీరోయిన్‌స్థాయికి పడిపోయింది. శౌర్యం, వినాయకుడు, నాగవల్లి వంటి చిత్రాల్లో అప్రధానమైన పాత్రలు పోషించిన పూనమ్... ఇకెలాగూ మెయిన్ హీరోయిన్ ఛాన్సులు రావని ఫిక్సయిపోయిందో ఏమో కానీ ఎక్స్‌పోజింగ్‌కు సై అంటోంది. మరి ఈ ఎక్స్‌పోజింగ్ పూనమ్‌కౌర్‌ను హీరోయిన్‌గా ఏ మేరకు ఎక్స్‌పోజ్ చేస్తుందో వేచి చూడాల్సిందే.



# వేశ్యలపై మోజుపడుతున్న హీరోయిన్లు



**బాలీవుడ్‌లో** 'కామటిపురా' పేరుతో ఓ సినిమా తెరకెక్కబోతోంది. ఈ సినిమాలో అమీర్‌ఖాన్ ప్రధాన పాత్ర పోషిస్తుండగా, మరో రెండు ప్రధాన పాత్రల్ని రాణీముఖర్జీ, కరీనాకపూర్ పోషించనున్నారట. కామటిపురా... అనగానే అందరికీ గుర్తొచ్చేది వేశ్యావాటిక అనీ, వేశ్యల జీవితాలను కథాంశంగా ఈ సినిమా తెరకెక్కుతోందనీ డైరెక్టర్ రీమా కాగ్టి చెబుతున్నాడు. రియలిస్టిక్ కథాంశంతో ఈ సినిమా తెరకెక్కనుందనీ, సన్నివేశాల్ని కామటిపురాలో వేశ్యల రియల్ లైఫ్‌కి దగ్గరగా వుండేలా అత్యంత జాగ్రత్తగా చిత్రీకరించనున్నారనీ తెలుస్తోంది. ఇందుకోసం స్వయంగా అమీర్‌ఖాన్‌రంగంలోకి దిగి, కామటిపురాలో పరిస్థితుల్ని అధ్యయనం చేసే పనిలో బిజీగా ఉన్నాడట. ఎంతైనా మిస్టర్ పెర్‌ఫెక్ట్ అమీర్‌ఖాన్ కాబట్టి, సినిమా బాలీవుడ్‌లో సంచలనాలు సృష్టించడం ఖాయమనేది సుస్పష్టం. ఇదిలా ఉంటే, అమీర్‌ఖాన్‌తోకలసి నటించడం ఎప్పుడూ ప్రత్యేకమైన అనుభూతినిస్తుందనీ, వేశ్యపాత్రలు నటనా ప్రతిభను వెలికితీస్తాయనీ రాణీముఖర్జీ, కరీనాకపూర్‌లు చెబుతున్నప్పటికీ అసలు సంగతి వేరేగా ఉంటుందనేది అందరికీ తెలిసిన విషయమే.




# హిట్టు ఎప్పుడొస్తుందో..?

**అనర్గళంగా** డైలాగ్స్ చెప్పడంలో బాలకృష్ణది ఓ డిఫరెంట్ స్టైల్, అయితే డైలాగ్స్ చెప్పడం కంటే తలకి ఎక్కువ పని చెప్పే అతని ధోరణి 'సింహా' ముందు వరకు అలాగే కొనసాగింది. ఆ పాత స్కూల్‌కి స్వస్తి చెప్పించి 'సింహా'లో కొత్తగా డైలాగ్స్ చెప్పించడంలో బోయపాటి శ్రీను సక్సెస్ అయ్యాడు. సినిమా కూడా పెద్ద హిట్ అయింది. దాని తర్వాత వచ్చే సినిమాల్లో కూడా బాలకృష్ణ ఈ కొత్త స్కూల్‌నే ఫాలో అవుతారని అనుకున్నారు. కానీ, దాసరి నారాయణరావు దర్శకత్వంలో బాలకృష్ణ చేసిన 'పరమవీరచక్ర'లో మళ్ళీ తన పాత స్కూల్‌కే వెళ్ళిపోయినట్టు సినిమా చూడగానే అర్థమైంది. బోయపాటిలాంటి డైరెక్టర్లు బాలకృష్ణని కొత్తదారిలో తీసుకెళ్దామని ట్రై చేస్తుంటే, దాసరి వంటి ముసలి డైరెక్టర్లు మాత్రం వెనక్కి లాగే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే రిటైర్ అయిపోయిన డైరెక్టర్లపై బోలెడంత నెగెటివ్ టాక్ వుంది. దానికి తగ్గట్టుగానే ఇటీవలి కాలంలో ఆ డైరెక్టర్లు తీసిన ప్రతి సినిమా బాక్సాఫీస్ దగ్గర ఘోరంగా ఫెయిల్ కావడం చూస్తుంటే తమ హీరో భవిష్యత్తును సత్తాలేని ఈ డైరెక్టర్లు ఏం చేయనున్నారో అనే ఆందోళన నందమూరి అభిమానుల్లో ఎక్కువైపోతోంది. ఇంతకూ ఈ విషయం బాలయ్యకు తెలియదనుకోవడం పొరపాటే. కానీ ఒక హిట్టు వచ్చాక అరడజను ప్లాపులిచ్చే నందమూరి సింహాన్ని హీరోగా పెట్టి సినిమాలు తీసే నిర్మాతలు,దర్శకులు కరువైపోయినప్పుడు ఇలాంటి పాత చింతకాయ పచ్చడి దర్శకుల్నే నమ్ముకోక తప్పదేమో.

# అవకాశాల కోసం... ఆరబోత

'రగడ' సినిమాలో ముగ్గురు హీరోయిన్లున్నారంటూ ప్రచారం బాగా జరిగింది. నిజానికి ఛార్మి చేసింది కేవలం ఐటెమ్ సాంగ్ మాత్రమే అయినా కానీ అనుష్క, ప్రియమణితో పాటు ఛార్మికి కూడా మీడియా మంచి కవరేజ్ ఇచ్చింది. అయితే రగడలో మొత్తంగా నలుగురు హీరోయిన్లున్నారు. కానీ పాపం.. ఆ నాలుగో హీరోయిన్‌కి కనీసం నామమాత్రపు ప్రచారం కూడా దక్కలేదు. కనీసం సమీక్షకులు కూడా ఆమె ప్రెజెన్స్‌ని కేర్ చేయలేదు. 'నువ్వు నేను' సినిమా ఫేమ్ అనిత 'రగడ'లో ఒక సీన్‌లో నటించింది. బ్లింక్ అండ్ మిస్ రోల్ కావడంతో అనితకి రగడ చేయడం వల్ల ఎలాంటి లాభం దక్కలేదు. ఇప్పటికే నటిగా ఎన్నో ఇన్నింగ్స్ ఆడేసి రిజెక్ట్ కాబడిన అనిత ఇప్పుడు ఇంకోసారి ట్రయల్ వేస్తోంది. కొత్తగా ఫోటోషూట్ చేయించుకుని మళ్లీ అవకాశాల కోసం నిర్మాతలకి, ప్రొడక్షన్ ఆఫీసులకి ఫోటోలు పంపిస్తోంది. ఈ నేపథ్యంలో తనకి రగడ ఎంతో కొంత హెల్ప్ అవుతుందని ఆశిస్తే అది కాస్తా ఎందుకూ కొరగాకుండా పోయింది.

# తరుణ్ సినిమా గట్టెక్కేనా?




**కెరీర్‌లో** చేసిన చిన్న చిన్న పొరపాట్లు... కాలం కలసిరాకపోవడం తన కెరీర్ డల్ అవడానికి కారణమని ఒప్పుకున్నాడు హీరో తరుణ్. నువ్వేకావాలి సినిమాతో యంగ్ హీరోల రేసులో టాప్ పొజిషన్‌లోకి వెళ్ళిన తరుణ్, ఆ తర్వాత ఒకటీ అరా సినిమాలతో మెరిసినా, ఆ తర్వాత క్రమక్రమంగా ఫ్లాపుల్లో కూరుకుపోయి, కెరీర్‌కి గుడ్‌బై చెప్పేయాల్సిన పరిస్థితి తెచ్చుకున్నాడు. కాస్త లేటుగా అయినా కెరీర్‌లో లోటుపాట్లు తెలుసుకున్న తరుణ్, కాస్త స్లిమ్ అవడమేకాదు.. మునుపటి గ్లామర్‌కోసం నానా తంటాలు పడ్తున్నాడట. కెరీర్‌ని ఇకపై సీరియస్‌గా తీసుకుంటాననీ, ఆచి తూచి అవకాశాల్ని ఎంచుకుంటాననీ, హీరోగా మళ్లీ నిలదొక్కుకుంటానని ధీమా వ్యక్తం చేస్తున్నాడు తరుణ్. తరుణ్ హీరోగా తెరకెక్కిన 'చుక్కలాంటి అమ్మాయి చక్కనైన అబ్బాయి' చాన్నాళ్లుగా విడుదల కాకుండా ఆగిపోయిన సంగతి తెలిసిందే. ఆ సినిమా సంగతి అలా ఉంటే, కొత్తగా తరుణ్ హీరోగా ఓ సినిమా సెట్స్‌పైకి రానుంది. నట్టికుమార్ నిర్మిస్తున్న ఈ సినిమా అయినా తరుణ్‌ని హీరోగా నిలబెడుతుందేమో చూద్దాం.

# మోహన్‌బాబు ఇంట్లో రెండు కుంపట్లు...




**చూడ్డానికి** మంచు ఫ్యామిలీ అంతా కలిసికట్టుగానే కనిపిస్తోంది కానీ లోపల మాత్రం అంతా సజావుగా జరగడం లేదనిపిస్తుంది. తమ మధ్య అభిప్రాయబేధాలున్న సంగతి మంచు కుటుంబ సభ్యులు బయటపెట్టకపోయినా కానీ అండర్‌కరెంట్‌గా ఫ్యామిలీ కనెక్షన్స్ కొద్దిగా డిస్టర్బ్ అయిన విషయం తెలుస్తూనే ఉంది. ప్రస్తుతం మోహన్‌బాబు ఇంటినుంచి రెండు బ్యానర్లు బిజినెస్‌లో ఉన్నాయి. లక్ష్మీప్రసన్న పిక్చర్స్‌తో పాటు విష్ణుస్థాపించిన 24ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ కూడా సినిమాలు నిర్మిస్తోంది. లక్ష్మీప్రసన్న పిక్చర్స్ డీలింగ్స్ అన్నీ మంచు లక్ష్మి హ్యాండిల్ చేస్తుంటే, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పనులు విష్ణు భార్య విరానికా చూసుకుంటోంది. మంచు లక్ష్మి సినిమాలో మంచు మనోజ్ హీరో అయితే, అబ్వియస్‌గా మరో బ్యానర్ విష్ణుకి అంకితమైంది. అంతేకాకుండా మీడియాలోను వీరు రెండు గ్రూపులు మెయింటైన్ చేస్తోన్న సంగతి స్పష్టమవుతుంది. విరానికా ఫాలోవర్స్ కొందరు మంచు లక్ష్మిపై, ఆమె కార్యక్రమాలపై బురద జల్లుతోంటే, వారికి విరానికా పార్టీలిస్తూ ఎంకరేజ్ చేస్తోంది. నిన్న మొన్నటి వరకు మంచు గడ్డలా గట్టిగా ఉన్న బంధాలకి ఇప్పుడిప్పుడే ఏదో సెగ తగిలి నీరౌతున్నట్టున్నాయి. లోగుట్టు పెరుమాళ్ళకే ఎరుక!

# చరణ్‌కు మరోసారి చెంపదెబ్బ తప్పదా?



**మొదటి** రెండు సినిమాలు కమర్షియల్‌గా ఉద్దండులైన దర్శకులతో చేసిన రామ్‌చరణ్ మూడో సినిమాకి వచ్చేసరికి క్లాస్‌ని ఆకట్టుకుంటానంటూ భాస్కర్ డైరెక్షన్‌లో నటించాడు. కానీ చరణ్ చేసిన ప్రయోగం మరీ పుల్లగా ఉందంటూ ఆరెంజ్‌ని మాస్ జనం ఛీకొట్టారు. దాంతో ఇకనైనా ప్రయోగాలు కట్టిపెట్టి సేఫ్‌రూట్ ఎంచుకుంటాడని, మాస్ డైరెక్టర్లతో సినిమాలు చేసుకుంటూ తన రేంజ్ పెంచుకుంటాడని అభిమానులు ఆశించారు. అయితే రామ్ చరణ్ మాత్రం ప్రస్తుతం ఎక్స్‌పెరిమెంట్ మోడ్‌లోను, మూడ్‌లోను ఉన్నాననే సంకేతాలు పంపిస్తున్నాడు. తన తదుపరి చిత్రాన్ని గమ్యం క్రిష్ డైరెక్షన్‌లో చేయాలని చరణ్ నిర్ణయించుకుంటున్నట్లు సమాచారం. చరణ్ ఈ డెసిషన్‌కి ఫిక్స్ అయితే కనుక ఖచ్చితంగా బ్లండర్ చేసినట్టే అనాలి. ఎందుకంటే క్రిష్‌కి డైరెక్టర్‌గా మంచి పేరొచ్చినమాట నిజమే కానీ కమర్షియల్ హీరోలని హ్యాండిల్ చేయడంలో అతనికి ఇంకా మెళకువలు తెలియాలి. చరణ్‌తో అతను తన దారి మార్చుకుని మాస్ సినిమాల బాట పడితే ఒకే కానీ భాస్కర్‌లా తన దారిలోకే చరణ్‌ని తెచ్చుకోవాలని చూస్తే ఆరెంజ్ రిజల్ట్ ఇంకోసారి రిపీట్ అయినా ఆశ్చర్యపోనవసరం లేదనాలి. ప్రస్తుతం వినిపిస్తున్న వార్తల్ని బట్టి చూస్తుంటే... 'మెరుపు' అసలు విడుదలవుతుందో లేదోననిపిస్తోంది......

# రానాను ఇలియానా గట్టెక్కిస్తుందా?



**అదో** విచిత్రమైన కాంబినేషన్. ఎవరూ ఊహించని కాంబినేషన్. అదే రానా, ఇలియానా, వీళ్ళిద్దరితో పూరి సినిమా చేస్తున్నాడంటే అందరూ ఆశ్చర్యపోయారు. 'నేను నా రాక్షసి' టైటిల్ చూసి మరింత షాక్ అయ్యారు. ఇప్పటివరకు పూరి జగన్నాథ్ సినిమా వస్తోందంటే ఎంతో కొంత ఎక్స్‌పెక్టేషన్స్ వుండేవి. అలాంటిది ఈ సినిమా మీద ఎవరికీ ఎక్స్‌పెక్టేషన్స్ లేవు. లీడర్ తర్వాత రానా చేస్తున్న ఈ సినిమాకి అతనే మైనస్. దానికి తగ్గట్టుగానే సినిమా బిజినెస్ కూడా వుందని తెలుస్తోంది. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన స్టిల్స్‌ని చూస్తే ఇలియానా ఈ సినిమాలో ఇంకా అందంగా కనిపిస్తోంది. ఇలియానా గ్లామరే ఈ సినిమాని కాపాడాలని అందరూ ఒక అభిప్రాయానికి వచ్చారు. పబ్లిసిటీ విషయంలో కూడా రానాని పక్కనపెట్టి ఇలియానాని ఎక్కువ ఫోకస్ చెయ్యాలని చూస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటివరకు ఇలాంటి సిట్యుయేషన్ ఎదుర్కోని పూరి తన ఆశలన్నీ ఇలియానా పైనే పెట్టుకున్నాడని అతని సన్నిహితులు చెబుతున్నారు.

# 'ఆ' సరదా తీరలేదు...



**ప్రియమణికి** ఆ సరదా తీరలేదట.. పెడార్థాలు తీయకండి.. 'ఆ సరదా' అంటే లేడీ ఓరియెంటెడ్ సినిమాతో హిట్టు కొట్టాలన్న సరదా అట. ఆల్రెడీ 'సిద్ధం' సినిమా చేసింది కదా... అంటే ఆ సినిమా ఆశించిన విజయాన్ని అందివ్వలేదంటూ లేటుగా వాపోతోంది ప్రియమణి. అన్నట్లు... అప్పట్లో ప్రియమణి ఆ సినిమా హిట్టంటూ 'సిద్ధం' సినిమా గురించి బోల్డం హడావిడి చేసిన సంగతి అందరికీ గుర్తుండే ఉంటుంది. ప్రియమణి సరదా సంగతెలా ఉన్నా, లేడీ ఓరియెంటెడ్ కథాంశాలు పెద్దగా వర్కవుట్ అవడం లేదని, అందునా ప్రియమణికి అంత సీన్ లేదని టాలీవుడ్‌లో పలువురు అభిప్రాయపడుతున్నారు. రెమ్యూనరేషన్ తగ్గించుకుని అయినా లేడీ ఓరియెంటెడ్ సినిమాలో నటించాలనుకుంటున్నాని ప్రియమణి ఓపెన్ ఆఫర్లు కూడా ఇచ్చేస్తోంది. ఆమె ఇస్తోంది సరే... ఆ సాహసం దర్శక నిర్మాతలు చేయొద్దూ...

# పిచ్చ హ్యాపీగా నమిత



**'పరమవీరచక్ర'** సినిమాని మిస్సయినందుకు తనకిప్పుడు చాలా హ్యాపీగా వుందంటోంది నమిత. 'సింహా' సినిమాలో బాలయ్య సరసన నటించిన నమిత, ఆ వెంటనే 'పరమవీరచక్ర' సినిమా కోసం బాలయ్య రికమెండ్ చేసినా, ఆమె మాత్రం ఆ అవకాశాన్ని తిరస్కరించింది. వేరే కారణాల్ని అప్పట్లో చూపి, నమిత 'పరమవీరచక్ర' సినిమా నుంచి తప్పుకున్నా, ఇప్పుడు మాత్రం, ఆ కథ అప్పట్లోనే తనకు నచ్చలేదనీ, అందుకే ఒప్పుకోలేదనీ, తీరా సినిమా విడుదలయ్యాక ఫ్లాపయ్యిందని పండగ చేసుకుంటోంది. 'పరమవీరచక్ర' సినిమాలో అమీషాపటేల్ పోషించిన పాత్రకు తొలుత నమితను అనుకున్నారంటూ అప్పట్లో గాసిప్స్ విన్పించిన సంగతి తెల్సిందే. ఇదిలా వుంటే, అమీషాపటేల్ గానీ, నేహా ధూపియా గానీ ఎక్కడా 'పరమవీరచక్ర' సినిమా ఊసే ఎత్తడం లేదు. వున్నంతలో ఇటు బాలయ్య.. అటు దాసరి సినిమా ప్రమోషన్... అంటూ పోయిన సినిమాని పట్టుకు వేలాడుతుండడం గమనార్హం.









# 'మెరుపు' కూడా 'ఆరెంజ్'లాగే తుస్సుమంటుందా?

**రామ్‌చరణ్** తాజా చిత్రం మెరుపు షూటింగ్ వాయిదాల మీద వాయిదాలు పడుతోంది. దానికి కారణం.. రామ్ చరణ్ అతి జాగ్రత్తలే అంటున్నారు. స్క్రిప్ట్ లోపాలతో ఆరెంజ్ చిత్రం ఊహించని విధంగా ఫ్లాప్ కావటంతో రామ్ చరణ్ ఈ చిత్రం స్క్రిప్టు మొత్తం తిరగరాయిస్తున్నాడని తెలుస్తోంది. ధరణి చెప్పిన స్టోరీ లైన్‌కి ఇప్పుడు చాలా మార్పులు వస్తున్నాయని, మరోసారి స్క్రిప్టు ఫైనలైజ్ అయ్యాకే షూటింగ్ ప్రారంభించనున్నారని సమాచారం. అందులోనూ ధరణి.. కథ కన్నా యాక్షన్ ఎపిసోడ్స్ మీద ఎక్కువ ఆధారపడ్డాడని, కథ క్లారిటీగా ఉండాల్సిందేనని చిరంజీవి కూడా మందలించటం కూడా ఓ కారణమంటున్నారు. మరోప్రక్క ఈ చిత్రానికి హీరోయిన్ సమస్య వచ్చింది కాజల్ డేట్స్ ఎడ్జస్ట్ చేయలేనని చేతులు ఎత్తేసింది. ఫుట్‌బాల్ నేపథ్యంలో జరిగే ఈ చిత్రం... ఎట్టి పరిస్థితుల్లోనూ భాక్సాఫీస్ వద్ద మినిమం గ్యారెంటీ కావాలని ఆ మేరకు వర్క్ జరగాలని రామ్‌చరణ్ ఆదేశించాడని తెలుస్తోంది. ఇక ధరణి గతంలో పవన్ కళ్యాణ్‌తో బంగారం చిత్రం చేసాడు. ఆ చిత్రం భాక్సాఫీస్ వద్ద పెద్దగా వర్కవుట్ కాలేదు. మరి అప్పుడు బాబాయ్‌కు చుక్కలు చూపించినట్లే ఇప్పుడు అబ్బాయికి కూడా పట్టపగలే చుక్కలు చూపిస్తాడని ఫిలింనగర్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు హీరోయిన్ కాజల్ ఈ సినిమా నుండి జంప్‌అయిపోయింది కూడా.

# పవన్, మహేష్‌లను ఎదుర్కొంటున్న ఎన్టీఆర్



**ఒకప్పుడు** తెలుగు పరిశ్రమలో అగ్రశ్రేణి ఫైనాన్షియర్ అయిన శింగనమల రమేష్ ఇప్పుడు కాస్తా అట్టర్ ఫ్లాప్ ప్రొడ్యూసర్‌గా ముద్ర వేయించుకున్నాడు. శింగనమల రమేష్ దివాళా తీయడంలో పవన్ కళ్యాణ్ సినిమా 'పులి' మహేష్ 'ఖలేజా' ముఖ్యపాత్ర పోషించాయి. ఈ రెండు సినిమాల మీద 30 కోట్ల పైగా నష్టపోయిన శింగనమల రమేష్ ఇప్పుడు దాదాపుగా బయట తిరగడం తగ్గించేశాడు. అయితే శింగనమల రమేష్ కష్టాన్ని తెలుసుకుని అతనికో సినిమా చవకగా చేసి పెట్టాలని జూ.ఎన్టీఆర్ చూస్తున్నాడు. పవన్ కళ్యాణ్, మహేష్ బాబుల వల్ల కొంప కొల్లేరయిన నిర్మాతని తాను నిలబెడితే అంతా తన గురించి గొప్పగా చెప్పుకుంటారని జూ.ఎన్టీఆర్ ప్లాన్ వేశాడు. బిజినెస్ పరంగా, క్రేజ్ పరంగా, తనకి పోటీదారులైన ఈ ఇద్దరు హీరోలని దాటేశాననిపించుకోవడానికి ఇది బాగా కలిసొస్తుందని యంగ్ టైగర్ అనుకంటున్నాడు. శింగనమల రమేష్ పాలిట పవన్, మహేష్ ఎనిమీస్ అయితే తాను అతనికి ఫ్రెండ్ అవ్వాలని చూస్తున్నాడు. వాళ్లమీద ఆధిపత్యం చలాయించడం కోసం నిండా మునిగిన శింగనమలతో సినిమా మొదలుపెడితే, తీరా ఆ సినిమా సగంలో ఆగిపోతే జూ.ఎన్టీఆర్ మెడకే చుట్టుకుని అవకాశముందని సినీ వర్గాలవారు హెచ్చరిస్తున్నారు.



# మెగా బ్రదర్స్‌తో పెట్టుకుంది... అవకాశాలు పోగొట్టుకుంటోంది...

మెగా కుటుంబంతో పెట్టుకున్న వాళ్ల జీవితం నాశనం అనే విషయం ఉదయ్ కిరణ్ ద్వారా నిరూపితమైంది. చిరంజీవి కుటుంబంతో గొడవల తర్వాత ఉదయ్ కెరీర్ ఏ విధంగా నాశనం అయ్యిందో తెలిసింది. తాజాగా జెనీలియా కూడా ఆ ఖాతాలో చేరిపోయిందని పరిశీలకులు అంటున్నారు. మెగా బ్రదర్ నాగబాబు తీసిన 'ఆరెంజ్'లో జెన్నీ కథానాయికగా నటించిన విషయం తెలిసిందే. ఈ సినిమాకి అదనంగా డేట్స్ ఇవ్వాలంటే అదనంగా మరో 10 లక్షలు పారితోషికం కావాలని జెనీలియా ముక్కుపిండి వసూలు చేసిన విషయాన్ని నాగబాబు టాలీవుడ్‌లో ప్రచారం చేస్తున్నాడు. దాంతో తెలుగు నిర్మాతలెవర్వరూ జెన్నీకి అవకాశం ఇవ్వడానికి సుముఖంగా లేరట. మరి మెగా కుటుంబమా? మజాకానా వాళ్లతో పెట్టుకుంటే అంతే సంగతులు..

# భలే .... మొదలైంది



**'గోల్కొండ హైస్కూల్'తో** సంక్రాంతి సీజన్ ముగియగా, పోస్ట్ పొంగల్ సినిమా సీజన్ 'అలా మొదలైంది' చిత్రంతో భలేగా మొదలైంది. 'గోల్కొండ...' సినిమాకి వచ్చినట్టుగానే 'అలా మొదలైంది' చిత్రానికి కూడా పాజిటివ్ టాక్ వినిపిస్తోంది. అయితే 'గోల్కొండ...' సినిమాకంటే ఈ చిత్రానికి కమర్షియల్ అప్పీల్, రీచ్ ఎక్కువ కాబట్టి దానిలా దీని జర్నీ బాక్సాఫీస్ వద్ద డల్‌గా ఉండదని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. 'అష్టా చమ్మా' ఫేమ్ నాని మరోసారి మంచి సబ్జెక్ట్ సెలక్ట్ చేసుకుని ఆడియన్స్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ రాబట్టుకుంటున్నాడు. కృష్ణవంశీ శిష్యురాలిగానే ఇన్నాళ్లు పరిశ్రమకి తెలిసిన నందిని రెడ్డి ఇప్పుడు తనకంటూ సొంత ఐడెంటిటీ లభించే సినిమా తీసి విమర్శకుల ప్రశంసలు అందుకుంటోంది. రివ్యూలన్నీ యావరేజ్ నుంచి పైనే ఉండడంతో 'అలా మొదలైంది' సినిమా బాక్సాఫీస్ వద్ద స్లోగా స్టార్ట్ అయినా కానీ పికప్ అయ్యే ఛాన్సెస్ చాలా ఉన్నాయి. ఏ సెంటర్స్, మల్టీప్లెక్సెస్‌లో బాగా పే చేస్తుందని అనుకుంటున్న ఈ చిత్రానికి మున్ముందు చాలా చిత్రాలతో పోటీ ఏర్పడనుంది. వాటిని తట్టుకుని నిలబడితేనే ఇప్పుడనుకుంటున్నట్టు గా గట్టెక్కగలుగుతుంది.


## నా ముద్దులన్నీ టాలీవుడ్‌కే....!


**మబ్బుల్లో** నీరు చూసి ముంత ఒలకబోసుకోవడం తనకిష్టం ఉండదని పరోక్షంగా చెబుతోంది అనుష్క తనకొచ్చిన హిందీ అవకాశాన్ని సున్నితంగా తిరస్కరించడం ద్వారా తెలుగులో 'యముడు' పేరుతో అనువాదమైన 'సింగం' చిత్రాన్ని హిందీలో రీమేక్ చేస్తూ.. హిందీలోనూ అనుష్కనే తీసుకోవాలని భావించారు. అయితే, తెలుగు, తమిళంలో నెంబర్ ఒన్ హీరోయిన్‌గా చలామణి అవుతున్న అనుష్క.. హిందీలో మళ్లీ కొత్తగా తన ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు సుముఖత వ్యక్తం చేయలేదు. తెలుగులో అనుష్క తాజా చిత్రం 'ఢమరుకం' ప్రారంభమైంది! అయితే ఇక ముందు కూడా ఇదే మాటపై నిలబడుతుందో లేదో చూద్దాం!!



# అనుష్కతో ఎంజాయ్ చేస్తున్న చైతూ...

**యోగా** టీచర్‌గా ఉన్న అనుష్కని హీరోయిన్‌గా పరిచయం చేసి కెరీర్ ఇచ్చిన నాగచైతన్య ఇప్పటికీ ఆ అనుబంధాన్ని కొనసాగిస్తున్నాడు. తన తండ్రి నాగార్జున సినిమాల్లో వరసగా నటిస్తూ ఉన్నా నాగచైతన్య మాత్రం ఆమెతో రిలేషన్ కొనసాగిస్తూనే ఉన్నాడు. రీసెంట్‌గా న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌ని నాగచైతన్య తన స్నేహితులతో జరుపుకుంటూ మీడియా కళ్ళపడ్డారు. అతనితో పాటు అనుష్క కూడా ఉంది. ఇద్దరూ మిగతా స్నేహితులకు దూరంగా కబుర్లు చెప్పుకుంటూ. ఆతర్వాత కాస్సేపు మాయమయ్యారు. ఇక నాగార్జున క్యాంప్ మొత్తం ఈ పార్టీలో ఉన్నా... నాగార్జున మాత్రం మిస్సయ్యాడు. మరీ కొడుకుతో కలిసి పార్టీకి రావటం ఎందుకని దూరంగా ఉన్నాడని అక్కడ గుసగుసలు వినిపించాయి. ఇది భలే చిత్రంగా ఉన్నప్పటికీ... అసలు నాగకకు అనుష్కను పరిచయం చేసిందీ... మొదటి సినిమాలో ఛాన్స్ ఇప్పించిందీ నాగచైతన్యేనండోయ్....





# మహేష్ సినిమాలో గెస్ట్‌గా పవన్

సూపర్‌స్టార్ కృష్ణ కెరీర్‌లో సూపర్ హిట్‌గా నిలిచిన గూఢచారి 116 చిత్రాన్ని ఇప్పటికాలానికి అనుగుణంగా మార్చి కొద్దిపాటి మార్పులతో మహేష్‌బాబుతో చేయటానికి ప్లాన్ చేస్తున్నారు. మెహర్ రమేష్ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని రూపొందించాలని ఆర్.ఆర్. మూవీ మేకర్స్ వారు నిర్మించనున్నారు. ప్రభాస్‌తో చేసిన బిల్లా తరహా స్టైలిష్ టేకింగ్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తానని మెహర్ రమేష్ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఈ చిత్రంలో శోభన్ బాబు చేసిన పాత్ర పవన్ కళ్యాణ్ చేస్తే బావుంటుందని నిర్మాతలు భావిస్తున్నట్లు సమాచారం. అయితే ఆ పాత్ర చిత్రంలో గెస్ట్‌గా వచ్చి చనిపోతుంది. హీరోయిజం పెద్దగా ఉండదు. దానిని కొద్దిగా మార్చి పవన్‌ని అడగాలనే ఆలోచనలో దర్శక, నిర్మాతలు ఉన్నట్లు సమాచారం. అయితే క్యారెక్టర్ పరిధిని బట్టి కాకుండా ప్రాధాన్యతని బట్టి చేసే అవకాశం ఉందని పవన్‌కి చెందిన వారు చెప్పినట్లు చెప్పుకుంటున్నారు. అయితే స్క్రిప్టు వర్క్ పూర్తయిన తర్వాతే ఈ ప్రపోజల్ పెడదామని భావిస్తున్నారు. అనుకున్నట్లే అన్నీ జరిగితే పవన్, మహేష్ ఒకే పోస్టర్‌పై కనపడటం ఫాన్స్ కు పండగే.


ఒక విధంగా ఇద్దరు టాప్‌స్టార్స్ కలసి నటిస్తే చూడాలని ఆశపడేవారెందరో... కానీ అంత ధైర్యం ఏ నిర్మాతకుందో మరి?

# శృంగారం ఒలకబోస్తూ దొరికిన డైరెక్టర్



**లాయర్‌గా** ప్రవేశించి అటు తర్వాత టాలీవుడ్‌లో తన విలన్ నటనతో ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్నాడు జివి సుధాకర్ నాయుడు. జివి సుధాకర్ నాయుడు కంటే కూడా యావత్ తెలుగు పరిశ్రమకు జివిగా బాగా సుపరిచితం. విలక్షణమైన విలనిజం ఆయన సొంతం. మొట్టమొదట విలన్‌గా ప్రారంభమైనప్పటికీ కూడా తర్వాత కాలంలో తనలోని దర్శకుడుని బయటకు తీశారు. ప్రస్తుతం శ్రీకాంత్‌తో రంగ ది దొంగ లాంటి సినిమా తీశారు. ఈ సినిమాలో హీరోగా శ్రీకాంత్ డబుల్ రోల్ చేయగా, హీరోయిన్‌గా విమలరామన్ నటించారు. విలన్‌గా పరభాషా చిత్రాల వారిని తీసుకొస్తున్న తరుణంలో మన తెలుగులో విలన్స్ లేరా అంటూ తనదైన శైలిలో చక్కగా మాట్లాడినా, పరభాషా నటీమణులు వస్తే మాత్రం వారితో రొమాన్స్ చేయడానికి ఎగబడతాడని ఇండస్ట్రీ టాక్. ఈయన డైరెక్షన్‌లో క్యారెక్టర్ భామలు వుంటే తన కారవాన్‌లో సరసాలు సాగిస్తాడట. జీవీకి ఇండస్ట్రీలో పలుకుబడి కూడా బాగానే ఉండటంతో ఆయన ఆడింది ఆట పాడింది పాటగా సాగుతోందని సమాచారం. కాసేపు ఈయనకి సహకరిస్తే అవకాశాలు ఇప్పిస్తాడని చాలామంది తారలు ఇష్టం లేకపోయినా సహకరిస్తున్నారని ఫిలిం వర్గాల సమాచారం. షూటింగ్ స్పాట్‌లో పబ్లిక్‌గా ఇలాంటివి జరుగుతున్నా నిర్మాతలు చూసీ చూడనట్టు పోతున్నట్లు సినీజనం గుసగుసలుగా చెప్పుకుంటున్నారు.

# డైరెక్టర్‌కి దొరకని తిక్క




**తమిళ** డైరెక్టర్ పి.వాసుకి మన తెలుగు హీరోలపై మంచి టేస్టే ఉన్నట్టుంది. చంద్రముఖి సినిమా సక్సెస్ తర్వాత తన క్రేజ్‌ను పెంచుకోవడానికి మన టాలీవుడ్ హీరోలను బలిపశువులను చేశాడు. తమిళ దర్శకుడు పి వాసుని నమ్మినందుకు ఇంకో తెలుగు హీరోకి కూడా కాల్చి గట్టిగా వాతేశాడు. తెలుగు హీరోలని చూడగానే వాసుకి ఏమనిపిస్తుందో ఏమో గానీ వారిచేత విచిత్ర వేషాలు వేయించి జనాన్ని బెదరగొడుతుంటాడు. నాగార్జునతో తీసిన 'కృష్ణార్జున'లో వాసు అందగాడైన నాగార్జునని అందగాడైన నాగ్‌ని ఓ సీన్‌లో ముష్టివాడిగా చూపించాడు. తాజాగా 'నాగవల్లి'లో వెంకటేష్ చేత అఘోరా వేషమని భ్రమ కలిగించే ఒక పిచ్చి గెటప్ వేయించి అతనితో పిచ్చిడైలాగులు, పిచ్చి డాన్సులు వేయించి వారి ఫ్యాన్స్‌ని, ప్రేక్షకులని చచ్చేలా చేశాడు. మహారథిలో బాలకృష్ణతో కూడా డాన్స్ మాస్టర్ క్యారెక్టర్‌కి పెట్టిన విగ్గు బాలయ్య విగ్గులకే తలవంపులు తెచ్చిందనిపించేలా చేశాడు. అదే రజనీకాంత్ దగ్గరికి వచ్చేసరికి పి వాసుకి ఎక్కడిలేని స్వామి భక్తి పుట్టుకొచ్చేస్తుంది. రజనీకాంత్‌ని ఆయన గురువుగా భావించడమే కాకుండా వెంకటేష్‌తో కూడా రజనీ భజన చేయించాడు. ఇప్పటికైనా ఈ అరవ మేళాన్ని ఆమడదూరంలో పెట్టాల్సిన తరుణం వచ్చిందని మన హీరోలు గ్రహిస్తే బాగుంటుంది. లేకపోతే మన టాలీవుడ్ టాప్ హీరోలు ఆయనగారి చేతిలో బకరాలు అయిపోవడం కాయం అంటున్నారు ఫ్యాన్స్. మరొక గమనించ దగ్గ విషయం ఏంటంటే లక్కీగా చిరంజీవి మాత్రం పి వాసు చేతిలో ఎస్కేప్ అయ్యాడని మెగాఫ్యాన్స్ చంకలు గుద్దుకుంటున్నారు.




# చరిత్ర సృష్టించిన బాలయ్య...

**చరిత్ర** సృష్టిస్తానంటూ దాసరి నారాయణరావు నమ్మకంగా చెబుతోంటే అభిమానులంతా 'చరిత్ర'ని తప్పుగా అర్ధం చేసుకున్నారు. కానీ దాసరిమాత్రం అన్న మాట నిలబెట్టుకున్నారు. నిజంగానే తన 150వ చిత్రంతో చరిత్ర సృష్టించారు. 'పరమవీరచక్ర' తెలుగు చలన చిత్ర చరిత్రలో అత్యంత దారుణమైన పరాజయంగా రికార్డులకెక్కింది. స్టార్ హీరో నటించిన సినిమా కష్టపడి రెండు కోట్ల పైచిలుకు షేర్‌తో సరిపెట్టుకోవడం, అదీ 2011లో అంటే అది ఆషామాషీ రికార్డు కాదు. పెట్టిన పెట్టుబడి దాదాపుగా 90శాతం పోయినట్టే. అంటే అది ఇతరుల వల్ల సాధ్యపడదు. దాసరి సృష్టించిన ఈ రికార్డు బాలకృష్ణ కెరీర్‌కే మచ్చుగా మిగిలిపోతుంది. దాసరితో సినిమా చేస్తానని మాటచ్చినందుకు, దానిని నిలుపుకున్నందుకు బాలకృష్ణ ఈ పరమ ఘోర పరాజయాన్ని మోయక తప్పదు. తన దర్శకత్వానికి వృద్ధాప్యం వచ్చేసిందని దాసరి ఇకనైనా తెలుసుకుని తన ఫైనల్ కౌంట్ 150తో సరిపెడితే బాగుంటుందని చిత్ర పరిశ్రమ బాగు కోరుకునే వారంటున్నారు. మెగా హిట్టిచ్చి కానీ రిటైర్ కానని పట్టుబడితే మాత్రం మరిన్ని 'పరమవీరచక్ర'లతో యంగ్ ఇండియన్స్‌కి హింస తప్పదు.



# డైరెక్టర్‌తో తిరుగుతున్న ఎన్టీఆర్ లవర్

**ఎన్టీఆర్‌తో** ఒకానొక టైంలో ప్రేమాయణం సాగించినటువంటి సమీరారెడ్డి ఇప్పుడు గౌతమ్ మీనన్‌ని మత్తులోకి దించిందని అందరూ గుసగుసలు ఆడుకుంటున్నారు. గతంలో జూనియర్ ఎన్టీఆర్ కూడా సమీరా రెడ్డిని తెగ వెనుకవేసుకొచ్చేవాడని ఇండస్ట్రీ మొత్తానికి తెలిసిన విషయం. ఆమె మత్తులో పూర్తిగా మునిగిపోయిన జూనియర్ ఎన్టీఆర్ ఒకానొక టైంలో ఆమెతో తప్ప మరే హీరోయిన్‌తో సినిమా తీయనని చెప్పిన సందర్భాలు కూడా ఉన్నాయి. అందులో భాగంగానే జూనియర్ ఎన్టీఆర్ సరసన సమీరా రెడ్డి అశోక్, నరసింహుడు రెండు సినిమాలలో నటించింది. ఆమె మత్తులో పడిన జూనియర్ ఎన్టీఆర్ ఇలా ఐతే తన కెరియర్‌కే పెద్ద దెబ్బ తగులుతుందనే ఉద్దేశ్యంతో అది గ్రహించి సమీరా రెడ్డికి కొంచెం దూరం జరిగినట్లు సినీ విశ్లేషకులు అంటున్నారు. జూనియర్ ఎన్టీఆర్ దూరంగా వచ్చిన తర్వాత ఇప్పుడు సమీరారెడ్డి మత్తులో గౌతమ్ మీనన్ పడిపోయారని అంటున్నారు చాలా మంది. ఇది మాత్రమే కాకుండా సమీరా రెడ్డి లేకుండా సినిమా తీయాలని అనిపించలేనంతగా తయారు చేసిందని సమాచారం. ఇలా సమీరా ఒకరి తర్వాత ఒకరిని భలే లైన్‌లో పెడుతుందని అనుకుంటున్నారు. ఇది మాత్రమే కాకుండా సమీరా భారి నుండి తప్పించుకోవడానికి ఇతనికి ఎంత సమయం పడుతుందో ఈలోగా ఇతను జూనియర్ ఎన్టీఆర్‌లాగా ఎన్ని కానుకలు సమర్పించుకుంటాడో తెలియాలంటే వేచిచూడాల్సిందే.




# 'మగధీర'ను మడతపెట్టడానికి వస్తున్నదెవరు?

**తెలుగు** చలన చిత్ర చరిత్రలో ఎవరెస్ట్ శిఖరంగా పరిగణింపబడుతున్న మగధీర రికార్డులకు బ్రేక్ వేసే సమయం వచ్చిందంటూ ఎడాపెడా వాయించేస్తున్నారు మీడియా మిత్రులు. అరవై ఏళ్ల పరిశ్రమలో ఒక్క మగధీర రావటానికి ఎంతకాలం పట్టిందని పట్టించుకోకుండా పోకిరి, మగధీరల మధ్య ఉన్న టైం గ్యాప్ పరిగణలోకి తీసుకుంటే కొందరి వాదన నమ్మక తప్పడం లేదు. భారీ చిత్రాలను భారీ సంఖ్య ప్రింట్లతో ఎక్కువ థియేటర్లలో విడుదల చేయటం అన్న కొత్త సూత్రం ప్రకారం అయితే రానున్న కొద్ది రోజుల్లోనే అదృష్టం కలిసి వస్తే మగధీరకి బ్రేక్ వేసే చిత్రాలు దండిగానే చూడొచ్చు. అప్పటిదాకా ఎందుకు ఈ సంవత్సరంలోనే.. ఎన్టీఆర్ 'శక్తి' అల్లు అర్జున్ 'బద్రీనాథ్'లలో ఏ ఒక్కటి భారీ దిశగా పయనించినా మగధీర రికార్డులకి బ్రేక్ వేయడం ఖాయం అనే వాదన ఫిల్మీం నగర్‌లో యమ జోరుగా సాగుతోంది. అయితే 'ఖలేజా' యిచ్చిన షాకతో మహేష్ కసిగా ఉన్నాడని 'దూకుడు'తో ఈ యిద్దరు హీరోలకు చెక్ పెట్టనున్నాడంటున్నారు.



# పవన్‌కు సార... జియా అచ్ఛా హై

**పవన్‌కళ్యాణ్** సరసన ఇద్దరు హాట్ గుమ్మలు కథానాయికలుగా నటించ నున్నారా? అంటే.. అవుననే సమాధానం వినవస్తోంది. 2007 ఫెమినా మిస్ ఇండియా సారా జేన్, గరమగరమ్ 'నిశ్శబ్ద్' చిన్నది జియాఖాన్ – ఆ ఇద్దరూ అని తెలుస్తోంది. పవన్ హీరోగా తమిళ 'బిల్లా' దర్శకుడు రూపొందించే ఈ చిత్రం మార్చిలో సెట్స్‌పైకి వెళ్లనుంది. ఈ సినిమా ఎక్కువ భాగం కోల్‌కతాలో చిత్రీకరణ జరుగుతుంది. మాఫియా నేపథ్యంలో ఓ గ్యాంగ్‌స్టర్ జీవితం ఆధారంగా తెరకెక్కుతున్న సినిమా ఇది. తమిళ చిత్రం 'తీర్థ విలయాట్టు పిళ్లై'తో సినీ తెరకు సారా పరిచయమై గతేడాది బాలీవుడ్ చిత్రం 'గేమ్'లో నటించింది. అమితాబ్ 'నిశ్శబ్ద్'తో జియాఖాన్ అరంగేట్రం చేసి 'గజిని', 'హౌస్‌ఫుల్' చిత్రాల్లో నటించింది. పవన్ తాజా చిత్రం ఈ ఇద్దరికీ తెలుగులో ప్రవేశ చిత్రం కావడం విశేషం. సో... హాట్ హాట్ అందాల విందుకు సిద్ధంగా ఉండడమే మరి.






# కలిసొస్తున్న రెబల్ స్టార్స్

**బిల్లా** చిత్రంలో కలసి నటించిన రెబల్‌స్టార్స్ కృష్ణంరాజు, ప్రభాస్ ఇద్దరూ మరోసారి కలసి కనిపించబోతున్నారు. లారెన్స్ డైరెక్షన్‌లో రూపొందే రెబల్ చిత్రంలో ఈ ఇద్దరు స్టార్స్ కలసి దర్శనమిస్తారు. బిల్లాలో తొలిసారిగా ప్రభాస్, కృష్ణంరాజు కలసి నటించినా కానీ వారి మధ్య కెమిస్ట్రీ వర్కవుట్ కాలేదు. ముఖ్యంగా కృష్ణంరాజు చేసిన సిబిఐ ఆఫీసర్ రోల్ నవ్వుల పాలయింది. అయితే ఈసారి అలా జరగకుండా పెదనాన్న – అబ్బాయిల కలయిక సరిగ్గా సెట్ అయ్యేలా లారెన్స్ జాగ్రత్త పడుతున్నట్లు తెలిసింది. 'రెబల్'లో కృష్ణంరాజు, ప్రభాస్ తండ్రీ కొడుకులుగా నటిస్తారని సమాచారం. ఒకరితో ఒకరు పోటాపోటీగా నటించేలా ఈ పాత్రలు తీర్చిదిద్దారని సమాచారం. 'భిల్లా'లో హీరోయిన్‌గా నటించిన అనుష్క 'రెబల్'స్టార్స్ ఇద్దరితో మరోసారి కలసి నటించడం కొసమెరుపు. అయితే ఇటీవలి కాలంలో ప్రభాస్ నటించిన ఏ సినిమా కూడా ప్రేక్షకుల్ని రంజింపజేయలేకపోయిందనేది వాస్తవం. బిల్లాలో ఓవర్ కాన్ఫిడెన్స్ ప్రదర్శించినప్పటికీ ఆ స్టైయిల్ ప్రేక్షకులకు రుచించలేదు. మరి ఈ 'రెబల్'లోనైనా అబ్బాకొడుకులకు సరైన పాత్రలు లభిస్తాయో లేదోనని అభిమానులు ఉత్కంఠంగా ఎదురుచూస్తుండి ఉండవచ్చు. కానీ లారెన్స్ సంగతి తెలియంది ఏముంది? అంతా అరవ మేళమే తప్ప తెలుగు నేటివిటీకి దగ్గరగా హీరోని బిల్డప్ చేయడం చేతకాదనేది వాస్తవం. ఈ రెబల్ కూడా మరో బిల్లాలా చరిత్రలో కలిసిపోనుందనే భావించవచ్చు.

# బాలకృష్ణ నిజంగా గ్రేటే....

**నిజానికి నేను దాసరిగారి 'శివరంజని' సినిమాలో నటించాల్సింది. కానీ, అప్పటికి నా చదువు పూర్తి కాకపోవడం వలన, నాన్నగారు వద్దన్నారు. మరి అదేమీ విచిత్రమో కానీ, అప్పడు మిస్సయిన ఆ అవకాశం ఇన్నాళ్లుగా మిస్సవుతూనే వచ్చి... చివరికి దాసరిగారి 150వ చిత్రంలో నటించే అవకాశం రావడంతో ఎంతో సంతోషంగా ఉంది. దాసరి దర్శకత్వంలో నటించడం ఒక మరపురాని మధురానుభూతినిచ్చిందంటున్నాడు బాలయ్య.... అవును మరి... పరమవీరచక్ర మరో 'ఒక్కమగాడు'లా ఉందని అభిమానుల నుంచి వస్తున్న కామెంట్స్ గురించి ఏమంటాడో మరి.**



# ఆ తెలుగు దర్శకుడితో అనుష్క వివాహం

**రెండు** మూడు సంవత్సరాలలో నేను వివాహం చేసుకుంటాను.. ఇప్పటికే ఒక వ్యక్తిని ఎంపిక చేసుకున్నానంటూ అనుష్క ఇటీవలే మీడియాతో చెప్పింది. దాంతో ఆమె ఎవరిని వివాహం చేసుకోవటానికి ఎంపిక చేసుకుంది అంటూ అనే విషయం హాట్ టాపిక్‌గా మారింది. అయితే పరిశ్రమలోని కొందరు మాత్రం ఆమె వేదం చిత్రం దర్శకుడు క్రిష్‌తో ప్రేమలో పడిందంటూ గుసగుసలాడుతున్నారు. వేదం సమయంలో ఆమె.. క్రిష్‌తో బాగా ఇంటిమసిగా ఉండేదని, వాళ్ళిద్దరూ గంటలు తరబడి చర్చించుకోవటమే కాక తమిళంలో వేదం చేయటానికి క్రిష్‌ని ప్రేరేపించింది కూడా ఆమె అంటున్నారు. అలాగే క్రిష్ కూడా ఎక్కడికెళ్లినా అనుష్క టాపిక్ లేనిదే మాట్లాడటం లేదని, హైదరాబాద్‌లో ఆమె ఉన్నప్పుడు కలవటమేకాక ఫోన్‌లో కూడా ఆమె రోజు అతనితో టచ్‌లో ఉందని, కాబట్టి అతనే.. ఆమె ఎంపిక చేసుకున్న వ్యక్తి అయ్యుండవచ్చని అంటున్నారు.

# దీక్షాసేథ్‌ను ఒక్కరాత్రి గడపమన్న నిర్మాత



**దీక్షా సేథ్** ప్రస్తుతం తెలుగు సినిమాలలో మంచి హాట్ తారగా పేరొందిన తార. ఇటీవల కాలంలో సినీ ఇండస్ట్రీలోని కొంతమంది ముసలి నిర్మాతలు కళ్ళు దీక్షా సేథ్ మీద పడ్డాయంటున్నారు సినీ విశ్లేషకులు. దీనికి కారణం లేకపోలేదండీ ఈ మధ్య మన సినీ పరిశ్రమలోని ఫిఫ్టీ ప్లస్ వయసున్న ముసలి నిర్మాతలంతా ఒక పార్టీ చేసుకున్నారట. ఆ పార్టీలో కాస్త మందెక్కువైన ఒక ముసలి నిర్మాత "కొత్తమ్మాయి దీక్షా సేథ్ మామూలుగా డ్రెస్సులోనే కేకపుట్టిస్తుంది. ఆమె కనక చీర కడితే నా నరాలు జివ్వుమంటాయ్. ఆ అమ్మాయి గనక నాతో ఒక్క రాత్రి గడిపితే ఆ పిల్ల ఎంతడిగితే అంతిస్తాను" అని అన్నాడట చింతచచ్చినా పులుపు చావని ఆ నిర్మాత. అతని కోరిక విన్న ఆయన స్నేహితులు సరదాగా నవ్వుకున్నప్పటికీ సినిమా పరిశ్రమలో ఇలాంటివి సర్వసాధారణమే కాబట్టి... ఎప్పుడు ఏ హీరోయిన్ ఏ నిర్మాత వడిలో వాలుతుందో... ఏ నిర్మాత ఏ హీరోయిన్‌ని గదికి రప్పించుకుంటాడో జగమెరిగిన సత్యమే.




# దర్శకుడిగా వెలుగుతాడా?

**నిర్మాతగా** యం.ఎస్.రాజుకు ఎంతపేరుందో తెలియంది కాదు. నిర్మాతగా సాంకేతికంగానే కాదు... అన్నిశాఖలపై మంచిపట్టు ఉండటంతో ఆయనను పరిశ్రమలో మేకర్‌గా వ్యవహరిస్తుంటారు. ప్రేక్షకుల అభిరుచిని గమనించి సినిమా ఏవిధంగా ఉంటే బాగుంటుందో అర్థంచేసుకుని అందుకు అనుగుణంగా తన సినిమాలు ఉండేవిధంగా ఆయన ప్లాన్ చేసుకుంటుంటారు. ఇందుకోసం రచయితలు, దర్శకులు, ఇతర సాంకేతిక నిపుణులతో ఆయన విపరీతంగా చర్చిస్తారు. అంతేకాదు పకడ్బందీగా స్క్రిప్ట్ సిద్ధమైతే కానీ ఆయన సినిమా తియ్యరు. అయితే హిట్లు మీద హిట్లు ఇచ్చిన ఆయనకు కొంతకాలంగా వచ్చిన వరుస ఫ్లాపులు ఎంతగానో ఇబ్బందిపెట్టాయి. తన అభిరుచిని చాటుకుంటూ 'వాన' అనే చిత్రానికి దర్శకత్వం వహించాడు కూడా. ఆ చిత్రం ఆయనను బాగా నిరాశపరిచింది. ఈ నేపథ్యంలో తన తనయుడు సుమంత్ అశ్విన్‌ను హీరోగా పరిచయం చెయ్యాలని అనుకున్న ఆయనకు ఎట్టకేలకు సమయం అనుకూలించిందని, ఇటీవలనే ఆ చిత్రం పూనేలో ప్రారంభమైందని పరిశ్రమలో అంటున్నారు. ఈ చిత్రానికి యం.ఎస్.రాజు నిర్మాతగానే కాకుండా దర్శకత్వం కూడా వహిస్తున్నాడని, ఇందులో ఇద్దరు హీరోయిన్లు నటిస్తారని టాలీవుడ్‌లో చెబుతున్నారు. బెస్ట్ మేకర్‌గా క్రేజ్ సంపాదించుకున్న ఎంఎస్‌రాజు దర్శకుడిగా కూడా తనదైన ముద్ర చూపిస్తాడో లేదో చూద్దాం.

# చానా రేటు పెంచేసిన ఇలియానా

**హీరోయిన్లు** కూడా కోటి రూపాయల పారితోషికానికి చేరువయ్యారన్న విషయం కొత్తేమీ కాదు. అయితే అంతకంటే ఎక్కువగా ఇంకా చెప్పాలంటే... ఇంతవరకు ఏ కథానాయిక తీసుకోనంత పారితోషికాన్ని ఇలియానా డిమాండ్ చేయడంతో చేసేదేమీలేక ఆ దర్శక, నిర్మాతలు అంగీకరించారని ఫిలింనగర్ సమాచారం. తెలుగులో పాపులర్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్న ఇలియానాకు తమిళంలో అంతపేరు లేదన్న మాట వాస్తవం. అయితే హిందీ చిత్రం 'త్రీఇడియట్స్' పెద్ద విజయాన్ని నమోదుచేసుకోవడంతో దానిని తెలుగు, తమిళ భాషలలో రీమేక్ చేయాలని ప్రముఖ దర్శకుడు శంకర్ నిర్ణయించుకున్నాడు. ఈ నేపథ్యంలో ఇటీవల తమిళనాడులోని కొడైకెనాల్‌లో ఎంచక్కా శంకర్ షూటింగ్‌ను కూడా ప్రారంభించాడట. సైలెంట్‌గా జరిగిపోతున్న ఆ చిత్రం షూటింగ్‌లో ఇలియానా కూడా పాల్గొంటోందని అంటున్నారు. ఈ చిత్రం కోసం ఇలియానా ఒకటిన్నర కోటి రూపాయల పారితోషికాన్ని డిమాండ్ చేయడంతో, అంత మొత్తాన్ని ఇచ్చేందుకు నిర్మాత అంగీకరించాడని పరిశ్రమలో అనుకుంటున్నారు. ఇదే నిజమైతే ఇలియానా టాప్ ప్లేస్‌లో ఉన్నట్లు లెక్కే.










# తమిళంలో సందడి చేస్తున్న తెలుగు చిత్రాలు

**తెలుగులో** హిట్ అనిపించుకున్న సినిమాలన్నీ తమిళంలోకి రీమేక్ అయ్యే ట్రెండ్ ఇప్పుడు నడుస్తోంది. తమిళంలో సీజనల్‌గా ఏం సినిమాలు రిలీజవుతాయా? ఏం హిట్ అవుతాయా అని ఎదురు చూస్తూ ఉండే తెలుగు పరిశ్రమకు ఇది రివర్స్ అనుభూతి అన్నమాట. ఓ మోస్తరు తెలుగు హిట్లు కూడా తమిళ రీమేక్‌ల బాట పడుతున్నాయి. అయితే కొన్ని సినిమాలు ఇక్కడి హీరో, హీరోయిన్స్‌కు తమిళంలో ఉండే క్రేజ్‌నుబట్టి డబ్బింగ్ అవుతున్నాయి. లోబడ్జెట్‌లో తారాబలం లేకుండా తెలుగులో ఇటీవలే విడుదలైన 'అలా మొదలైంది' చిత్రాన్ని తమిళంలో రీమేక్ చేసేందుకు, ఫ్యాన్సీ ఆఫర్ ముట్టజెప్పేందుకు కొందరు తమిళ నిర్మాతలు సిద్ధమైనట్లు సమాచారం. అలాగే అనుష్క, అల్లు అర్జున్, మనోజ్‌ల కాంబినేషన్‌లో క్రిష్ దర్శకత్వంలో వచ్చిన 'వేదం' చిత్రాన్ని తమిళంలో 'వానమ్'గా రీమేక్ చేస్తున్న సంగతి తెలిసిందే. రాజమౌళి దర్శకత్వంలో రవితేజ, అనుష్కల కాంబినేషన్‌లో వచ్చిన విక్రమార్కుడు తమిళంలో కార్తి, తమన్నా కాంబినేషన్‌లో 'సిరుత్తై'గా విడుదలై తమిళనాట విజయఢంకా మోగిస్తోంది. తెలుగులో నాగార్జున నటించిన కమర్షియల్ హిట్ చిత్రం 'రగడ' తమిళంలో 'వంబు'గా విడుదలౌతోంది. మహేష్‌బాబు నటించిన 'ఖలేజా' తమిళంలో 'భద్ర'గా డబ్బింగ్ చేస్తున్నట్లు సమాచారం. వీటితో పాటు సునీల్, రాజమౌళిల కాంబినేషన్‌లో వచ్చిన 'మర్యాద రామన్న' తమిళ్‌రైట్స్ ఆ మధ్య రూ. 35 లక్షలకు ఓ నిర్మాత సొంతం చేసుకున్నట్లు వార్తలొచ్చాయి. ప్రకాస్‌రాజ్ కూడా ఇప్పుడు తెలుగు లేటెస్ట్ హిట్ చిత్రాలను తమిళం, కన్నడంలో రీమేక్ చేసే పనిలో ఉన్నట్లు సమాచారం. రానా నటించిన తొలి చిత్రం 'లీడర్' రీమేక్ చేసే యోచనలో ప్రకాష్‌రాజ్ ఉన్నారని వార్తలొస్తున్నాయి. ఈ వరుస చూస్తుంటే ఒకప్పుడు మన తెలుగు నిర్మాతలు కోలీవుడ్‌పై ఎలా ఎగబడే వాళ్లో అలా కోలీవుడ్ నిర్మాతలు ఇప్పుడు టాలీవుడ్‌లో సక్సెస్ అయిన సినిమాల్ని వదలడం లేదనిపిస్తోంది కదూ.









# 'రాజ' భోగంలో తేలుతున్న తెలుగు సినిమా

**తెలుగు** సినిమాకు మళ్లీ రాజభోగం వస్తుందో లేదో మనకు తెలియదు కాని... 'రాజు' పేరు గల నాలుగు సినిమాలు వెంటవెంటనే విడుదల కాబోతుండడం సహజంగానే అందరి దృష్టినీ విశేషంగా ఆకర్షిస్తోంది! చాలా కాకతాళీయంగా రాజు పేరును ఇముడ్చుకున్న నాలుగు చిత్రాలు విడుదలవుతున్నాయి. వీటిలో మొదటగా చెప్పుకోవాల్సింది 'రాజ్', సుమంత్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో ప్రియమణి, విమలారామన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. వి.ఎన్. ఆదిత్య దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కుమార్ బ్రదర్స్ నిర్మిస్తున్నారు. ఆ తర్వాత చెప్పుకోవాల్సింది రాంగోపాల్‌వర్మ దర్శకత్వంలో సునీల్ హీరోగా రూపొందిన 'కథ - స్క్రీన్‌ప్లే - దర్శకత్వం : అప్పల్రాజు', కలర్స్ స్వాతి హీరోయిన్‌గా నటిస్తున్న ఇటీవలే విడుదలైంది. ఇకపోతే, ఆలీ టైటిల్ పాత్ర పోషిస్తున్న 'తిమ్మరాజు' కూడా త్వరలో విడుదల కాబోతున్న సంగతి తెలిసిందే. 'యమలీల' వంటి సూపర్‌హిట్ ఇచ్చి, ఆ తర్వాత పలు చిత్రాల్లో హీరోగా నటించిన అలీ, కొంత విరామం తీసుకుని హీరోగా నటిస్తున్న ఈ చిత్రంపై మంచి అంచనాలే ఉన్నాయి. ఇకపై చిత్రాల కంటే ప్రముఖంగా చెప్పుకోవాల్సింది.. మంచు విష్ణు హీరోగా నటిస్తూ, తనే నిర్మించిన 'వస్తాడు నా రాజు' గురించి... ఈ చిత్రం ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 'ఝుమ్మంది నాదం' చిత్రంతో హీరోయిన్‌గా పరిచయమైన తాప్సీ ఈ చిత్రంలో నటించింది. మరి ఈ నలుగురు రాజుల్లో ఏ రాజు తెలుగు చలన చిత్రమనే రాజ్యంలో విజయపతాకం ఎగురవేస్తాడో వేచి చూడాల్సిందే!



# పుకార్లపై భూమిక గరంగరం...


**తన** భర్త భరత్‌ఠాకూర్ నుంచి తాను విడాకులు తీసుకోవాలనుకుంటున్నా నంటూ వస్తున్న వార్తల్లో ఎంతమాత్రం వాస్తవం లేదని భూమిక ప్రెస్‌మీట్ పెట్టి మరీ గగ్గోలుపెట్టింది. నాలుగేళ్ల క్రితం అంతర్జాతీయ స్థాయిలో ప్రఖ్యాతి గాంచిన యోగా గురు భరత్ ఠాకూర్‌ను భూమిక వివాహం చేసుకుంది. భర్తతో కలిసి ఒక సినిమా పత్రికతో సహా పలు వ్యాపారాలు నిర్వహించింది కూడా. 'తకిట తకిట' పేరుతో అందరూ కొత్తవాళ్లతో ఒక చిత్రాన్ని సైతం నిర్మించింది. అయితే ఇవన్నీ ఆర్థికంగా ఈ దంపతులకు కలిసిరాలేదు. దాంతో... ఇద్దరూ విడిపోతున్నారనే పుకార్లు పుట్టించేసారు. దుబాయిలో తాను కొత్తగా ప్రారంభించిన యోగా సెంటర్స్‌ను పర్యవేక్షించేందుకు భరత్ ఠాకూర్ దుబాయిలో ఉండగా, భూమిక తన కుటుంబ సభ్యులతో కలిసి ముంబయిలో ఉండడం ఈపుకార్లకు మరింత ఊతమిచ్చింది. అయితే, తమ ఇద్దరి మధ్య ఎటువంటి కలతలు లేవని, నిక్షేపంగా కలిసే ఉంటున్నామని భూమిక చెబుతోంది. ఇటువంటి పుకార్లు తమను విడదీయలేవని ఆమె తేల్చి చెబుతున్నప్పటికీ నిజా నిజాలు మాత్రం స్పష్టంగా తెలియడం లేదు. అయితే ఈమె చెప్పింది నిజమే కావాలని కోరుకుందాం.

# పెదవితో పెదవికి తాళం వేసిందా లేదా?






**అమీర్‌ఖాన్** మేనల్లుడు ఇమ్రాన్‌ఖాన్ - దీపికా పదుకునే జంటగా నటిస్తున్న చిత్రం 'బ్రేక్ కే బాద్'. రణబీర్ కపూర్‌తో విడిపోయిన దీపిక హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం కావడంతో 'బ్రేక్ కే బాద్' అనే టైటిల్ అందర్నీ విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇకపోతే, ఈ చిత్రంలో ఇమ్రాన్ - దీపికల మధ్య లిప్‌లాక్ కిస్ సీన్ ఒకటి పిక్చరైజ్ చేసారని ప్రచారం జరుగుతుండడం ఈ చిత్రానికి మరింత క్రేజ్‌ను తెచ్చిపెడుతోంది. ఇక్కడ మరొక ఆసక్తికర విషయమేమిటంటే.. ఇదంతా రూమర్ మాత్రమేనని ఇమ్రాన్ కొట్టిపారేస్తుంటే, దీపిక మాత్రం నిజమేనంటోంది. 'అవును.. ఈ చిత్రంలో మా ఇద్దరి మధ్య ఒక హాట్ లిప్‌లాక్ కిస్ సీన్ ఒకటి చిత్రీకరించడమైంది. ఈ సీన్ ఈ సినిమాకు చాలా కీలకం. అందుకే దర్శకుడు చెప్పిన వెంటనే రెండో ఆలోచన లేకుండా అంగీకరించాను.' అని దీపిక చెబుతోంది. మరి ఇమ్రాన్ ఎందుకు అబద్ధం చెబుతున్నాడు? అని ప్రశ్నిస్తే.. ఈ ప్రశ్న మీరు ఇమ్రాన్‌నే అడగండి అని గడుసుగా తప్పించుకుంటోంది. ఇటీవల విడుదల చేసిన ఈ చిత్రంలోని కొన్ని స్టిల్స్‌ను చూస్తుంటే మాత్రం దీపిక నిజం చెబుతోందని, ఇమ్రాన్ అబద్ధం చెబుతున్నాడని అర్థమవుతోంది కదూ!



# ఆకట్టుకుందా?

**తొలిప్రేమలోని** తియ్యదనం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరమేముంది ? అలాగే పవన్ కళ్యాణ్ నటించగా ఘన విజయం సాధించిన 'తొలిప్రేమ' సినిమా గురించి కూడా ఇప్పుడు కొత్తగా చర్చించుకోవాల్సిన పనిలేదు. చాలా కాకతాళీయం కావచ్చు...లేదా ఉద్దేశ్యపూర్వకంగానైనా కావచ్చు. పవన్‌కళ్యాణ్ తాజా చిత్రానికి 'తీన్‌మాన్' అనే టైటిల్‌పెట్టి, దానికి 'సెలబ్రేషన్ ఆఫ్ లవ్' అనే టాగ్‌లైన్ పెట్టారు. ప్రపంచ ప్రేమికుల దినోత్సవానికి కొద్దిరోజుల ముందు ఈ టైటిల్ అనౌన్స్ చేయడం విశేషమనే చెప్పుకోవాలి. హిందీ 'లవ్ ఆజ్‌కల్'కు రీమేక్‌గా రూపొందుతున్న ఈ సినిమాకి ముందు 'ఖుషీగా', 'లౌలీగా', 'లౌలీ' మస్తి' అనే టైటిల్స్ పరిశీలించినప్పటికీ... చివరికి 'తీన్‌మార్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేసారు. తొలిసారిగా త్రిష పవన్‌కళ్యాణ్ సరసన నటిస్తున్న ఈ చిత్రంలో 'తొలిప్రేమలోని తియ్యదనం' గురించి మరొకసారి తెలియజేస్తారని ప్రేక్షకాభిమానులంతా ఆశిస్తున్నారు. చిరంజీవితో 'బావగారూ బాగున్నారా' వంటి బ్లాక్‌బస్టర్‌తోపాటు, 'శంకర్‌దాదా యం.బి.బియస్' వంటి ఎంటర్‌టైనింగ్ మూవీస్ తీసిన జయంత్ సి.పరాన్జీ దర్శకత్వంలో రూపొందుతున్న 'తీన్‌మార్' చిత్రాన్ని నటుడు గణేష్‌బాబు నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం వేసవి కానుకగా విడుదలయ్యేందుకు సిద్ధమవుతోంది! గమ్మత్తేమిటంటే ఇంకెందరో యంగ్ హీరోల సినిమాల మధ్య విడుదలౌతున్న ఈ సెలబ్రేషన్ ఆఫ్ లవ్ ఏ రేంజ్‌లో సెలబ్రేషన్ చేసుకుంటుందో.!


# బాబాయ్‌ను ఫాలో అవుతున్న అబ్బాయ్



**అనేక** హిట్ చిత్రాలతో వెంకటేష్ ఇంటి పేరు విక్టరీగా మారిపోయింది. అలాంటి బాబాయ్‌ని స్ఫూర్తిగా తీసుకుని హీరోగా కంటే నటుడిగా మంచి పేరు తెచ్చుకోవాలని ఆశిస్తున్నాడు రానా. ఎలాంటి పాత్రనైనా చేయగల కళాకారుడ్ని నటుడని అంటారు. సాంకేతికంగా హీరో అనవచ్చునేమో కానీ నటుడిగా ఏ పాత్రనైనా పండించడమే తన కిష్టమని రానా చెబుతున్నాడు. అందుకే కెరీర్ తొలి దశలోనే తన బాబాయ్ నటించిన 'బొబ్బిలిరాజా' చిత్రాన్ని ఇప్పుడు రానా చేయబోతున్నాడని, ఇందుకు సంబంధించిన సన్నాహాలు తెరవెనుక జోరుగా జరుగుతున్నాయని అంటున్నారు. తనది తిరుగులేని సినీ నేపథ్యం కలిగిన కుటుంబం కావడం రానాకు లభించిన మరో అదృష్టం. అదీగాక తన తండ్రి సురేష్‌బాబు ఆయన కెరీర్‌ను ఎంతో జాగ్రత్తగా మలుస్తుంటాడు. 'లీడర్' తర్వాత రానా చేస్తున్న చిత్రం 'నేను నా రాక్షసి'. ఈ చిత్రం విడుదలైన వెంటనే 'బొబ్బిలిరాజా' రీమేక్‌ను మొదలుపెడతారట. అప్పట్లో బి.గోపాల్ ఆ చిత్రానికి దర్శకత్వం వహించాడు. ఇప్పుడు ఆయనే ఉంటాడో లేక వేరొకరిని అనుకుంటున్నారో ఇంకా తెలియ రాలేదు. అప్పట్లోనే అద్భుతమైన గ్రాఫిక్ వర్క్సను ఆ చిత్రంలో పెట్టారు. ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఇంకా అద్భుతాలు సృష్టించే అవకాశం వుంది.

# రాక్షసిని నమ్ముకుంటున్న రానా

**దేవదాసు** చిత్రంతో టాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చి.... అతి తక్కువ టైమ్‌లోనే పాపులర్ హీరోయిన్‌గా పేరుతెచ్చుకున్న గోవా భామ ఇలియానా. ప్రస్తుతం ఎన్టీఆర్‌తో 'శక్తి', రానాతో 'నేనూ నా రాక్షసి', అలాగే శంకర్ రూపొందిస్తున్న 'త్రీ ఇడియట్స్' రీమేక్‌లోనూ నటిస్తున్న ఇలియానా... 'బర్ఫీ' అనే చిత్రంతో బాలీవుడ్ ఎంట్రీ కూడా ఇవ్వనుంది. తెలుగు, తమిళ, హిందీ బాషల్లో బిజీగా ఉన్న ఈ అమ్మడు త్వరలో కొత్త బిజినెస్ స్టార్ట్ చేయబోతోంది. అందరు తారల్లాగే దీపముండగానే ఇళ్లు చక్కబెట్టుకుంటున్న చందంగా క్రేజ్ ఉన్న టైమ్‌లోనే రెండు చేతులా సంపాదించేందుకు ఇలియానా ప్లాన్ రెడీ చేసేసుకుంటోంది. ఇంతకీ ఇలియానా చేయబోతున్న కొత్త బిజినెస్ ఏంటో తెలుసా? 'గార్మెంట్ బిజినెస్'.... ఇలియానా తన పేరుమీదే తొలి షోరూమ్‌ని తనకు హీరోయిన్‌గా లిఫ్టిచ్చిన హైదరాబాద్‌లో త్వరలో ప్రారంభించబోతోంది. దీని తర్వాత మెయిన్ మెయిన్ సిటీస్‌లో ఇలియానా తన గార్మెంట్ ప్రపంచాన్ని విస్తరింపజేస్తుందట. హీరోయిన్‌గా ఓ వెలుగు వెలుగుతున్న ఈ గోవాభామ తను స్థాపించబోయే బిజినెస్‌లో కూడా మంచి గుర్తింపుని పొందుతానని కాన్ఫిడెంట్‌గా తన సన్నిహితుల వద్ద వాపోతోందట.



# సినీ ఎన్‌కౌంటర్

## ఫొటో స్టోరీ

# ఆమెకిద్దరు

రేష్మాని బాయ్‌ఫ్రెండ్ సురేష్ కలిశాడు. లేడీ ఓరియంటెడ్ సినిమా తీస్తున్న
ఓ నిర్మాత కమ్ ఫైనాన్షియర్ గురించి చెబుతున్నాడిలా....




అన్నట్లుగానే ఫైనాన్షియర్‌ని తీసుకురావడం.. అతడ్ని వలలో వేసుకుని పడక గదికి రప్పించడం చకచకా జరిగిపోయాయి..




రేష్మ మైకంలో పడిన ఆ ఫైనాన్షియర్ ఆమె యిచ్చిన సుఖానికి ప్రతిఫలంగా సినిమా తీసాడు. కాకపోతే రెండేళ్లపాటు ఆ సినిమా తీస్తూనే ఉండడంతో అట్టర్ ఫ్లాప్ అయ్యింది. దానికి తోడు క్రిమినల్ కేసులో ఇరుక్కోవడంతో ప్రస్తుతం ఆ నిర్మాత అడ్రస్ లేకుండా పోయాడు. తిరిగి రేష్మా పరిస్థితి మొదటికి వచ్చింది. ఈసారి రేష్మా గేలానికి చిక్కేదెవరో?




సినీ ఎన్‌కౌంటర్
శృంగారం ఒలకబోస్తూ
దొరికిన డైరెక్టర్
వేశ్యలపై
మోజుపడుతున్న
హీరోయిన్లు
విశ్వరూపం
ప్రదర్శిస్తున్న
ప్రియమణి
ఛార్మి కోరిక,
తీర్చేవారెవరో?